ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

- సిరీస్ కోల్పోయిన టీమ్‌ఇండియా
- సిరీస్ వశం చేసుకున్న ఆసీస్
- ఆదుకున్న రోహిత్, అయ్యర్!
- మరోసారి విఫలమైన కోహ్లి

➤ 2వ పేజిలో..

FRIDAY 24TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 203 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 24 అక్టొబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 203 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## పోచారం కాల్పుల కేసును 12 గంటల్లోనే ఛేదించాం : సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్, అక్టోబర్23(అక్షరం న్యూస్)

పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కాల్పుల కేసును 12 గంటల్లోనే ఛేదించామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. యమ్నంపేట్ వద్ద అక్టోబర్ 22న సాయంత్రం కాల్పుల్లో గో రక్షక్ కార్యకర్త బిడ్ల ప్రసాంత్ అలియాస్ సోను సింగ్ తీవ్రంగా

➤ మిగతా 2వ పేజిలో..

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బిజెపి పోరు

**నవంబర్ తొలివారంలో 'చలో హైదరాబాద్'**

**బండి సంజయ్‌తో కాలేజీ యాజమాన్యాల భేటీ**



హైదరాబాద్,అక్టోబరు 23 : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరక్ష్య ధోరణితోపాటు విజిలెన్స్ దాడుల పేరుతో బెదిరించడాన్ని తెలంగాణ భారతీయ జనతా పార్టీ తీవ్రంగా పరిగణిస్తోందని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. ఇప్పటికే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బందితో నవంబర్ తొలివారంలో 'చలో హైదరాబాద్' నిర్వహించేదుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించేదాకా ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. గత రెండురోజులుగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావులను కలిసి మద్దతు కోరుతున్నాయని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని బండి సంజయ్ నివాసంలో పలువురు ఇంజనీరింగ్, బీఈడీ, ఇతర ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు సమావేశం అయ్యాయని తెలిపారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌తోపాటు బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో

➤ మిగతా 2వ పేజిలో..

## గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ

**తెలంగాణ ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు**



మెల్‌బోర్న్,అక్టోబర్23(అక్షరం న్యూస్)

తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్ బయోటెక్' నిర్వహించిన సదస్సులో శ్రీధర్‌బాబు కీలకోపన్యాసం చేశారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ సాధించిన పురోగతి, భవిష్యత్ ప్రణాళిక, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు.జీడీపీలో తెలంగాణ వాటా 5శాతం, గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ సగటు కంటే రాష్ట్ర జీఎస్‌డీపీ ఎక్కువ. ఏడాదిన్నరలో రూ.3.2లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. లైఫ్ సైన్సెస్ రంగాన్ని రాబోయే ఐదేళ్లలో 250 మిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం. దీనికి సంబంధించి త్వరలో నూతన పాలసీ తీసుకు రాబోతున్నాం. గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్‌లో భారత్ నుంచి హైదరాబాద్‌కు మాత్రమే స్థానం దక్కింది. బయో డిజిటల్ యుగానికి కావాల్సిన అత్యుత్తమ వనరులు అందించేలా యువతను తీర్చిదిద్దుతున్నాం" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

➤ మిగతా 2వ పేజిలో..



## ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

- 'కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి.
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది
- పార్టీ నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్,అక్టోబర్23(అక్షరం న్యూస్)

.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు."కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్

➤ మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

- ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేత
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆర్డినెన్స్ బిల్లు



హైదరాబాద్,అక్టోబర్23(అక్షరం న్యూస్)

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు.కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు.1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం..

➤ మిగతా 2వ పేజిలో..

## వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు

**హెచ్చరించిన వాతావరణశాఖ**

హైదరాబాద్,అక్టోబర్23 (అక్షరం న్యూస్)



తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 12గంటల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను ఆనుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత 12గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్,

➤ మిగతా 2వ పేజిలో..

## మహాకూటమి పోస్టర్ నుంచి రాహుల్ ఫొటో అవుట్

న్యూఢిల్లీ, అక్టోబర్23(అక్షరం న్యూస్)




కూటమి తరఫున సీఎం అభ్యర్థి ప్రకటన కోసం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ పోస్టర్ల నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫొటో మాయమవడం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. వచ్చే నెల బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నేడు ప్రతిపక్ష కూటమి పార్టీలు పాట్నాలోని ఓ హోటల్‌లో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోస్టర్లలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఫొటోను మాత్రమే ప్రముఖంగా ప్రదర్శించారు. మిగతా భాగస్వామ్య పార్టీల

➤ మిగతా 2వ పేజిలో..

## దీపావళి వారి వెలుగులు తీసేసింది

### వేడుకల్లో పేలుడు వల్ల 125మంది కంటికి గాయాలు

న్యూఢిల్లీ, అక్టోబర్23 జీవితాల్లో వెలుగులు నింపే దీపావళి పండుగ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ నగరంలోని కొన్ని కుటుంబాల్లో చీకటిని నింపింది. నేటి రోజుల్లో దీపావళి రోజు బాణాసంచా కాల్చడం పతాక స్థాయికి చేరింది. కొత్త కొత్త బాణాసంచా వీధుల్లో అందుబాటులోకి రావడంతో పిల్లలతో సహా పెద్దలు కూడా వాటిని కొనుగోలు చేసి కాల్చుతున్నారు. తాజాగా బాణాసంచా కాలుస్తుండగా అనుకోని ఘటన జరిగింది. తుపాకీ ఆకారంలోనే ఉండే బాణాసంచాను పిల్లలు పేలుస్తుండగా.. అందులోని విషపు రసాయనాలు పిల్లల కంటిపై పడి తీవ్ర ప్రభావం చూపింది. గన్ కాల్చేటప్పుడు.. గొట్టంలో పెట్టి గురి చూసి కాల్చుతారు. అలాగే చిన్నపిల్లలు కూడా కాల్చుతుండగా రసాయనాలు పేలి కళ్లపై పడ్డాయి . కేవలం రూ. 150–200 ఖర్చుతో తయారయ్యే కాల్షియం కార్బైడ్ తుపాకీ, పిల్లల జీవితాల్లో అంధకారం సృష్టించింది. కళ్ళకు గాయాలు కావడంతో పిల్లలందరిని ఆసుపత్రులకు తరలించారు. అయితే కొందరు పెద్దలు కూడా ఈ తుపాకిని పేల్చి తమ ప్రాణాల మీదికి తెచ్చుకున్నారు. ఆసుపత్రులు తెలిపిన వివరాల ప్రకారం ఇప్పటివరకు 125 మందికి పైగా ఈ పేలుడు బారిన పడ్డారు. ఈ గ్యాస్ లైటర్, ప్లాస్టిక్ పైపు, సులభంగా దొరికే కాల్షియం కార్బైడ్‌తో ఈ బొమ్మ తుపాకిని తయారు చేస్తారు. పైపులో ఉన్న కార్బైడ్ నీటితో కలిసినప్పుడు ఆసిటైలిన్ వాయువు ఉత్పత్తి అవుతుంది. ఆ సమయంలో చిన్న చిమ్మటి చిమ్మరుతో భారీ పేలుడు సంభవిస్తుంది. పైపు పగిలిపోతే ప్లాస్టిక్ ముక్కలు కళ్లలోకి, ముఖంపైకి దూసుకెళ్లి తీవ్రమైన గాయాలు కలిగిస్తాయి. చాలా సార్లు పిల్లలు ఆసక్తిగా పైపులోకి చూడగానే పేలుడు జరిగి కళ్లకు, ముఖానికి, కార్నియాకు గాయాలయ్యాయి. భోపాల్ ఆసుపత్రుల నివేదికల ప్రకారం, వందకు పైగా బాధితుల్లో 20–30 శాతం మందికి తీవ్రమైన డ్యామేజ్ అయిందని పేర్కొంది. కొందరికి వెంటనే శస్త్రచికిత్స చేయాల్సి వచ్చిందని.. కొంతమందికి కార్నియా ట్రాన్స్‌ప్లాంట్ చేయాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు.

### మాజీ రాష్ట్రపతి విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి




తిరువనంతపురం, అక్టోబర్23 మాజీ రాష్ట్రపతి కేఆర్ నారాయణన్‌కు చెందిన విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. కేరళ రాజ్‌భవన్‌లో నారాయణన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దళిత కమ్యూనిటీకి చెందిన నారాయణన్.. 1997 నుంచి 2002 వరకు రాష్ట్రపతిగా విధులు నిర్వర్తించారు. ఆయన సేవలు స్మరించేందుకు ఛాతి భాగం వరకు ఉన్న నారాయణన్ ప్రతిమను ఏర్పాటు చేశారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీహార్ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్, సీఎం విజయన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ తర్వాత ముర్ము మాట్లాడారు. కేఆర్ నారాయణన్ జీవితం ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు.

## ముంబైలో అగ్ని ప్రమాదం

న్యూఢిల్లీ, అక్టోబర్23 దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని ఓ వాణిజ్య భవనంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. జోగేశ్వరి వెస్ట్ ఏరియాలోగల జేఎంఎస్ బిజినెస్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పుతున్నారు. భవనం పై అంతస్తులో పలువురు చిక్కుకున్నారు. వారిని కిందకు దించేందుకు రెస్క్యూ టీమ్స్ ప్రయత్నిస్తున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

## డీజీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్, అక్టోబర్23 గోరక్ష సభ్యుడు సోనూసింగ్‌పై బుధవారం జరిగిన కాల్పులను నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలు ఆందోళనకు పిలుపునిచ్చారు. దీంతో డీజీపీ ఆఫీసు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. జరిగిన సోనూ సింగ్ పై కాల్పులను నిరసిస్తూ ధర్నాకు దిగారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది. పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లకు తరలిస్తున్నారు. దశలవారీగా వస్తున్న బీజేపీ సభ్యులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. డీజీపీ ఆఫీసులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్‌రావు చేరుకున్నారు. గోరక్షకు కాల్పుల అంశంపై డీజీపీకి మెమొరాండం ఇచ్చారు. అటు కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రవీంద్ర భారతి, అసెంబ్లీ ఏరియాల్లో భారీగా పోలీసులు మోహరించారు.

## గ్రూప్-1 నియామకాల్లో అక్రమాలు

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత లేఖ

హైదరాబాద్, అక్టోబర్ 23: తెలంగాణ గ్రూప్–1 నియామకాల్లో అక్రమాలు జరిగాయని, వాటిపై విచారణ జరిపించాలని కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత లేఖ రాశారు. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రూపు–1 నియామకాల్లో రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘించారని పేర్కొన్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు విరుద్ధంగా నియామకాలు చేపట్టినట్టు తనకు నిరుద్యోగులు ఫిర్యాదులు చేశారని పేర్కొన్నారు. నిరుద్యోగులు లేవనెత్తుతున్న అంశాలపై విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రూప్–1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కు ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్‌కి మరొక హాల్ టికెట్ నంబర్ ఇవ్వడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని లేఖలో రాసుకొచ్చారు. గ్రూపు–1 పేపర్ల మూల్యాంకనంలో తమకు అన్యాయం జరిగిందని తెలుగు మీడియం అభ్యర్థులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో ఇటీవలే గ్రూప్–1 ఉద్యోగాలకు ఎంపికైన 562 అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసిన సంగతి తెలిసిందే.

## ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

➢ మొదటి పేజి తరువాయి

అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్.కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్.జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.

## పోచారం కాల్పుల కేసును 12 గంటల్లోనే ఛేదించాం : సీపీ సుధీర్‌బాబు

➢ మొదటి పేజి తరువాయి

గాయపడ్డారన్నారు. గో రక్షక్ దళ్ కార్యకర్త ప్రశాంత్‌పై కాల్పులు జరిపిన నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు ఏ1 మొహమ్మద్ ఇబ్రాహీం ఖురేషీని అరెస్టు చేశామని... అలాగే సహ నిందితులు ఏ3 కురువ శ్రీనివాస్, ఏ4 హసన్ బిన్ మోసిన్‌లను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మరో నిందితుడు ఏ2 హనీఫ్ ఖురేషీ పరారీలో ఉన్నాడన్నారు. ఇబ్రాహీం.. పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. గోవుల అక్రమ రవాణా బయటపెట్టాడని ప్రశాంత్‌పై నిందితులు కక్ష పెట్టుకున్నారన్నారు. నిందితుడు ఇబ్రాహీం, బాధితుడు సోను సింగ్‌కు గతంలో పరిచయం ఉందని చెప్పారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఇబ్రాహీం 12 సంవత్సరాలుగా పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. ప్రశాంత్ గతంలో 6 సార్లు పశువుల అక్రమ రవాణా అడ్డుకున్నాడని తెలిపారు. దాంతో ఇబ్రాహీంకు 1 కోటి రూపాయల నష్టం వచ్చిందన్నారు. ఈ క్రమంలో సోనూ సింగ్ అలియాస్ ప్రశాంత్‌పై ఇబ్రాహీం కక్ష పెంచుకున్నాడన్నారు సీపీ. పశువులను రవాణా చేసుకోవాలంటే 5 లక్షలు ఇవ్వాలని ప్రశాంత్ డిమాండ్ చేశాడని నిందితులు చెబుతున్నారని.. దీనిపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని రాచకొండ సీపీ తెలిపారు. నిందితుడు శ్రీనివాస్.. సెటిల్ చేసుకుందాం, మాట్లాడుకుందామని చెప్పి ప్రశాంత్‌ను స్పాట్‌కు రప్పించాడని... మాట్లాడుకుందామని పిలిచి ఫైరింగ్ చేసి పారిపోయారన్నారు. పిస్టల్‌ను ఛత్తీస్‌గఢ్‌లో కొనుగోలు చేసినట్టు తమ దర్యాప్తులో తేలిందన్నారు. నిందితులు వాడిన వెహికల్ సీజ్ చేశామని... ఒక పిస్టల్, మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఈ ఏడాది రాచకొండ కమిషనరేట్ పరిధిలో 5110 పశువుల్ని ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సంవత్సరం పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బిజెపి పోరు

పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు తమ గోడును వెళ్లబోసుకున్నాయి. ‘తెలంగాణలో సుమారు 2500 ప్రైవేట్ విద్యా సంస్థలు ఉన్నాయి. ఇంజనీరింగ్, మెడిసిన్, బీఈడీ, డిగ్రీతో సహా 15 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి ప్రైవేట్ కాలేజీల్లో చదువుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా బకాయిలు ఇవ్వడంలేదు. దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. కాలేజీల్లో చదువు చెప్పే అధ్యాపకులతోపాటు బోధనేతర సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వలేకపోతున్నాం. కాలేజీ అద్దెలు, మెయింటెనెన్స్ ఛార్జీలూ చెల్లించలేకపోతున్నాం.జీతాలు రాకపోవడంతో అధ్యాపకులు సైతం నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నారు. కాలేజీలనిర్వహణ పెనుభారంగామారింది.ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో ఆయా విద్యార్థులు ఉన్నత కోర్సులకు వెళ్లలేక, ఉద్యోగాలు పొందలేక ఇబ్బంది పడుతున్నారు. అంతిమంగా 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదివే విద్యార్థులంతా పేదరికం నుంచి వచ్చిన వాళ్లేనని, వాళు సొంతంగా ఫీజులు కూడా చెల్లించే పరిస్థితి లేదు’ అని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఇస్తున్న హామీలేవీ అమలు కావడం లేదు. పోయిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇకపై ప్రతినెలా రూ.500 కోట్ల చొప్పున ఏడాదిలో రూ.6వేల కోట్లు చెల్లిస్తానని, వీటితోపాటు మిగిలిన బకాయిలన్నీ చెల్లిస్తానని హామీ ఇచ్చారు. అయినా నేటి వరకూ ఒక్క నెల బకాయి కూడా చెల్లించలేదు. మాటను నిలబెట్టుకోనందుకు తాము సమ్మె నోటీసు ఇస్తే కాలేజీల్లో తనిఖీల పేరుతో విజిలెన్స్ టీమ్ లను పంపి బెదిరిస్తున్నారు. బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లిస్తే తనిఖీలు చేసినా తమకు ఇబ్బంది లేదు. మేము పొరపాట్లు చేస్తే సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నాం’ అని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పేర్కొన్నాయి. కాలేజీల యాజమాన్యాల ఆవేదన విన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్‌తో మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేలా విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల పక్షాన బీజేపీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఈ విషయంలో కాలేజీ యాజమాన్యాలు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. తక్షణమే బకాయిలన్నీ చెల్లించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు భవిష్యత్తు కార్యాచరణపై కాలేజీ యాజమాన్యాలతో బండి సంజయ్, లక్ష్మణ్ చర్చించారు. రెండు, మూడు రోజుల్లో నగదు చెల్లించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.

## వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు

➢ మొదటి పేజి తరువాయి

నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నా గర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని తెలిపింది. శుక్రవారం ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పే ర్కొంది. కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు.. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నా రాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## మహాకూటమి పోస్టర్ నుంచి రాహుల్ ఫొటో అవుట్

➢ మొదటి పేజి తరువాయి

నేతల చిన్న ఫొటోలను పోస్టర్లలో ఏర్పాటు చేశారు. అయితే, అందులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఫొటో మాత్రం ఎక్కడా కనిపించలేదు. ఈ వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇందుకు సంబంధించిన పోస్టర్లు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు విమర్శలకు ఎక్కుపెట్టింది. తేజస్వి యాదవ్, ఆయన మద్దతుదారులు.. రాహుల్ నాయకత్వాన్ని అవమానించారంటూ వ్యాఖ్యానించింది. తాజా పరిణామాలపై బీజేపీ నేత షెహజాద్ పూనవాలా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ‘నిన్నటి వరకూ రాహుల్ గాంధీయే కూటమి ముఖచిత్రంగా చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం గౌరవం లేదని స్పష్టమవుతోంది. ఈ కూటమికి గందరగోళం, విభజన, పదవుల కోసం ఆశ తప్ప.. ఒక లక్ష్యం గానీ, దార్శనికత గానీ లేవు’ అంటూ ఎద్దేవా చేశారు.

### సీఎం అభ్యర్థిగా తేజస్వీయాదవ్

న్యూఢిల్లీ, అక్టోబర్23 బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం సమీపిస్తుంది. అలాంటి వేళలో సైతం విపక్ష కూటమి మహాగర్‌బం ధన్‌లో సీట్ల సర్దుబాటు ఒక్క కొలిక్కి రావడం లేదు. అయితే ఈ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం ఏకాభిప్రాయానికి వచ్చినట్లు మీడియా కథనాల ద్వారా వెల్లడి అవుతోంది. సీఎం అభ్యర్థిగా ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వీ యాదవ్‌ను ఎంపిక చేసినట్లు ఆ కథనాల సారాంశం. దీనిపై ఈ రోజు అంటే.. గురువారం సాయంత్రం మహాగర్‌బంధన్‌లోని పార్టీలన్నీ కలిసి ప్రకటిస్తాయని సమాచారం. 243 స్థానాలున్న బిహార్ అసెంబ్లీకి రెండు దశల్లో.. అంటే నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆర్జేడీ 143 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. ఇక కాంగ్రెస్ పార్టీ 61 స్థానాల్లో అభ్యర్థులను నిలిపింది. సీపీఐ 9, సీపీఐ (ఎం) 4 స్థానాల్లో అభ్యర్థులను రంగంలోకి దింపింది. మరో ఎనిమిది స్థానాల్లో మాత్రం ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు.. ఎవరికి వారు తమ అభ్యర్థులను రంగంలోకి దింపాయి. అంటే మహాగర్‌బంధన్‌లోని పార్టీల అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొందని దీనిని బట్ట అర్థమవుతుంది. అయితే ఈ కూటమిలో చీలక ఏర్పడిందంటూ ఇప్పటికే పుకార్లు షికారు చేస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెలువడనున్నాయి. దీంతో ఏ పార్టీకి ఓటరు పట్టం కట్టాడనేది ఆ రోజు సుస్పష్టం కానుంది.

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

➢ మొదటి పేజి తరువాయి

ఇద్దరు పిల్లల నిబంధనను టచ్ చేయలేదు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. 2024 డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు. తాజాగా ఇవాళ జరిగిన కేబినెట్..పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేతకు ఆమోదం తెలిపింది.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకునే మనసున్న "మారాజు"

-బిక్షాటన చేసే నిరుపేదలకు బ్లాంకిట్లు ఉచితంగా అందజేసిన చేపూరి బుచ్చయ్య జమున

-గత వేసవికాలంలో పాదరక్షలు ఉచితంగా అందజేసిన భార్యాభర్తలు





**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 23 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణం సాయినగర్ లోని షిరిడి సాయిబాబా గుడి దగ్గర రాజన్న సిరిసిల్ల జిల్లా సీనియర్ సిటిజన్ అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య జమున భార్యాభర్తలు చలికాలం సమీపించడంతో భిక్షాటన చేసే నిరుపేదలకు బ్లాంకిట్లు ఉచితంగా అందజేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకునే మనసున్న మారాజు అయ్యారు. గత వేసవి కాలంలో బిక్షాటన చేసే నిరుపేదలకు పాదరక్షలు ఉచితంగా అందజేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. భిక్షాటన చేసే నిరుపేదలకు ఏ ఆపద వచ్చిన ఆపద్బాంధవుడిలా ఆదుకుంటారని బిక్షాటన చేసే నిరుపేదలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సీనియర్ సిటిజన్ అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య జమున భార్య భర్తలతో పాటు సీనియర్ సిటిజన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనపాల శంకరయ్య, కోశాధికారి దొంత దేవదాస్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలిసిన నారాయణపురం రైతులు.



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 23/అక్షరం న్యూస్ :**

-మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఆధ్వర్యంలో నారాయణపురం,రైతులతో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి దగ్గర తీసుకెళ్లి నారాయణపురం రైతుల సంబందించిన 1100 ఎకరాల భూమికి ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించారు 700 మంది రైతులకి పాత,పాసుబుక్, పహాణి,భూభారతి సదస్సు లో రైతులందరూ ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం దరఖాస్తు చేసుకున్నారు 60 ఏండ్లు సాగులో ఉన్న పట్టా భూములకు పట్టాలు ఇవ్వకుండా జిల్లా రెవెన్యూ యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని పట్టాదారు పాస్ పుస్తకం లేకపోతే గిరిజన%ఢ% గిరిజనేతర రైతులకు రైతుబంధు రైతు బీమా పంట రుణాలు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందట్లేదని వెంటనే ఎంపీ వేం నరేందర్ రెడ్డి కి వివరించగా వేం నరేందర్ రెడ్డి వెంటనే రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ కి మరియు జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్ తో ఫోన్లో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం నారాయణపురం భూములకు పట్టాలు ఇవ్వాలని రెవెన్యూ మంత్రి స్వయంగా నిండు అసెంబ్లీలో, మరియు కేసముద్రం బహిరంగ సభలో మాట ఇచ్చారు అని ఎట్టి పరిస్థితుల్లో రైతుల విషయంలో అలసత్వం వహించొద్దని పట్టాలు అతి తొందరలో రెవిన్యూ మంత్రి పర్యటన నారాయణపురం రైతులకి పట్టాలు. పంపిణి కార్యక్రమం ఉంటుందని సంబందించిన అధికారూలకి ఆదేశాలు జారీ చేసారు వేం నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమం లో నారాయణపురం మాజీ ఎంపీటీసీ దారావత్ రవి, గుగులోతు శంకర్,జాటోత్ వెంకన్న, గుగులోత్ లచ్చు, దారావత్ శ్రీనివాస్, దేవా, రాములు, లకపతి, రమేష్, వెంకన్న, బాషా, విరాసింగ్, జాటోత్ సురేష్, రైతులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు నారాయణ పురం రైతులకు న్యాయం చేయాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ఫోన్



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 23/అక్షరం న్యూస్ :**

-బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ఫోన్ చేసి మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురానికి గిరిజన రైతులకు న్యాయం చేయాల్సిందిగా కోరారు.నారాయణపురం గ్రామానికి చెందిన రైతులు సుమారు 30మంది ఎంపీ రవిచంద్రను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ న్యాయం చేయాల్సిందిగా కోరారు.ఎంపీ రవిచంద్ర వెంటనే స్పందిస్తూ, సుమారు 700 మంది రైతులకు 1100 ఎకరాలకు సర్వే పూర్తి అయ్యాక కూడా పట్టాలు జారీ చేయకపోవడాన్ని,పాస్ పుస్తకాలు అందజేయకపోవడాన్ని చీఫ్ సెక్రటరీ దృష్టికి తెచ్చారు.ఈ రైతులకు పాస్ పుస్తకాలు లేక రైతుబంధుతో యూరియా కూడా అందకపోవడం, ఎటువంటి రుణాలు మంజూరు కాక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని ఎంపీ రవిచంద్ర వివరించారు.వీళ్లు పలుమార్లు సచివాలయం,మంత్రుల నివాసాలు, మహబూబాబాద్ కలెక్టరేట్ చుట్టూ చక్కర్లు కొట్టినా కూడా న్యాయం జరుగకపోవడం విచారకరమన్నారు.ఈ రైతులు పడుతున్న బాధలు అర్థం చేసుకుని సత్వర న్యాయం అందించాల్సిందిగా ఎంపీ వద్దిరాజు వివరించగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సానుకూలంగా స్పందించారు.

# సింగరేణి కళాకారుడు రాధాకృష్ణకు ఘన సన్మానం



**జ్యోతినగర్ ఎన్టీపీసీ అక్టోబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి ఆర్జి-3 ఏరియా ఓసీపీ-1 సిహెచ్ పి కన్వేయర్ ఆపరే టర్, సింగరేణి సీనియర్ కళాకారుడు కొంద్ర రాధా కృష్ణను ఘనంగా సన్మానించారు. సెంటినరీ కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో గురువారం వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆర్జి-3, భూపాలపల్లి ఏరియా ప్రాంతీయస్థాయి సాంస్కృతిక పోటీల సందర్భంగా, సింగరేణి మాజీ క్రీడా, కళాకారుడు, నిరీక్షణ క్రియేషన్స్ అధినేత చంద్రపాల్ ఆధ్వర్యంలో రెండు ఏరియాల కళాకారులు రాధాకృష్ణను సన్మానించారు. పోటీలకు న్యాయనిర్ణేతగా హాజరైన ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కే.స్వామి, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ మాట్లాడుతూ రాధాకృష్ణ క్రమశిక్షణ, ప్రతిభ కలిగిన క్రీడాకారుడు, కళాకారుడని పేర్కొన్నారు. 1992లో సింగరేణి సంస్థలో ఉద్యోగంలో చేరినప్పటి నుండి క్యారంబోర్డు, టేబుల్ టెన్నిస్, హాకీ వంటి క్రీడల్లో రాణించి, కోల్ ఇండియా స్థాయి పోటీలలో పలు పతకాలు సాధించారని, అలాగే సాంస్కృతికరంగంలో జానపద, లలిత గీతాలు, గజల్ గాయకుడిగా కూడా ప్రతిభ కనబ రచారని ప్రశంసించారు. రానున్న ఏప్రిల్ లో ఉద్యోగ విం మణతో ఒక మంచి కళాకారుడిని కోల్పోవడం బాధా కరమైనప్పటికీ, అది ప్రతి ఉద్యోగి జీవనంలో అని వార్యమని పేర్కొన్నారు. కాగా ఈ ప్రాంతీయస్థాయి సాం స్కృతిక పోటీలలో కళాకారుల అద్భుత ప్రదర్శనలు ప్రేక్షకు లను ఆకట్టుకున్నాయి. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి స్పోర్ట్స్, కల్చరల్ కో ఆర్డినేటర్స్, కళాకారులు అంజి, దేవ య్య, కె.ఎల్.ఎన్. ప్రసాద్, సదానందం, తాళ్లపల్లి నారా యణ, అడిచర్ల శ్రీనివాస్, మహేందర్, రాయమల్లు, మేజిక్ రాజా పాల్గొని రాధాకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

# సుడి దోమ నివారణకు రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## జనగాం గ్రామంలో క్షేత్ర పర్యటన చేసిన ఎ.డి.ఏ. జక్కుల కాంతారావు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం మండలంలోని జనగాం గ్రామంలో గురువారం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం తరఫున అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ జక్కుల కాంతారావు క్షేత్ర పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, పంటల పరిస్థితిని పరిశీలించారు. వరి పంటలో గింజ పాలు పోసుకునే దశలో ఉండటంతో, ఈ సమయంలో సుడి దోమల ప్రభావం అధికంగా ఉంటుందని ఆయన తెలిపారు.సుడి దోమల నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఎకరానికి బుప్రోఫిజిన్ 320 మిల్లీ లీటర్లు లేదా డైనోటెఫ్యూరాన్ 80 గ్రాములు లేదా పైమెట్రోజిన్ 120 గ్రాములు, 200 లీటర్ ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.అలాగే వరి పంటలపై కంకి నల్లి నియంత్రణకు స్పైరోమేసిఫెన్ మందు 150 మిల్లీలీటర్లు నీటితో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. రైతులు పంటలో ఈ సూచనలు పాటిస్తే పంట నష్టాన్ని నివారించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. ప్రకాశ్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కాంట్రాక్ట్ కార్మికుడికి పదవీ విరమణ సన్మానం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



గత 35 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఆలుగొండ లక్ష్మయ్యను సిహెచ్ పి ప్యాకేజ్-4 కార్మికులు గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఎంఎస్ నాయకుడు గొల్లూరి పురుషోత్తం పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ, కార్మిక చట్టాలలో ఉన్న లొసుగులను ఆసరాగా తీసుకుని ఎన్టీపీసీ యాజమాన్యం కార్మికుల హక్కులను నిర్లక్ష్యం చేస్తున్న విధానాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఒకే కాంట్రాక్టులో కనీసం ఐదు సంవత్సరాలు పనిచేస్తే అన్ని హక్కులు వర్తించాలి కానీ, యాజమాన్యం కాంట్రాక్ట్ కాలాన్ని కేవలం రెండు సంవత్సరాలకు కుదించి కార్మికులను జీవితకాలం హక్కుల నుండి దూరం చేస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే, మరణించిన కార్మికుల పిల్లలను డిపెండెంట్ కేటగిరీగా కాకుండా తాత్కాలిక కార్మికులుగా చూపిస్తూ వారి తండ్రులకు ఇచ్చే అలవెన్స్‌ను కాజేయడం సరైంది కాదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని బీఎంఎస్ పైస్థాయి నాయకుల దృష్టికి తీసుకెళ్లి, యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన హామీ ఇచ్చారు.సన్మాన కార్యక్రమంలో ప్యాకేజ్-4 కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఐ.ఎన్.టియుసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 23/ అక్షరం న్యూస్**

ఐ.ఎన్.టియుసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఐ.ఎన్.టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ అన్నారు. గురువారం రుద్రంపూర్ నందు ఐ.ఎన్.టియుసి ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈసమావేశంలో ఐ.ఎన్.టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలో ఉన్న సమస్యలపై నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. ఐఎన్టియుసి సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరగా పూర్తీ అయ్యేలా చూడాలని నాయకులకు కోరారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, జీదుల రాజేశ్వరరావు, ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ సెక్రెటరీలు సకినాల సమ్మయ్య, కాసర్ల సమ్మయ్య, సీతారామరాజు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, సి.హెచ్.సాగర్, డి శంకర్ బాబు, మల్లికార్జునరావు, నాయకులు భాను కమల్, లెనిన్ బాబు, రోశయ్య, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషుల, తదితరులు పాల్గొన్నారు.

# మూడు నమ్మకాలు అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించడం



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 23/అక్షరం న్యూస్ :-** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి దర్శనం యుగేందర్ కళాబృందం కేసముద్రం మండలం, అర్పణపల్లి గ్రామంలో యువత మదకద్రవ్యలకు దూరంగా ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా జాగ్రత్త వహించాలని పరిసరాల పరిశుభ్రత మూఢనమ్మకాలు అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.పాల్గొన్న కళాకారులు గిద్దె రామ్ నరసయ్య,మెరుగు రవీందర్ గౌడ్, ముణికుంట్ల ఐలేష్ కుమార్,బొడ్డు కుమారస్వామి ఆరెపల్లి నరేష్,భక్కి యాదయ్య, బోడ పరమేష్, పందుల బిక్షపతి,కొదమూరు కీర్తి,వజ్జ రాజ్యలక్ష్మి,డాంగి రోజా తదితరులు పాల్గొన్నారు.

# కంచ ఐలయ్య మృతదేహానికి ఘనంగా నివాళులు



వంశీ కృష్ణ/మహబూబాబాద్ /కేసముద్రం

కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామ సిపిఐ సీనియర్ నాయకుడు కంచ ఐలయ్య అనారోగ్యంతో మృతిచెందగా గురువారం ఎర్రజెండా కప్పి పూలదండ వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, చిత్రంలో మండల కార్యదర్శి చొప్పరి శేఖర్,వీరబోయిన చంద్రయ్య,ఎర్రోజు కరుణాకర్, రాజబోయిన చంద్రయ్య, చాగంటి వెంకన్న,గుండాల నర్సయ్య,ఆవుల బాబు, సోమ సుధాకర్ తదితరులు ఉన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన.. ఎమ్మెల్యే విజయ్



**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 23, అక్షరం న్యూస్:**

పెద్దపెల్లి జిల్లా శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ స్థానిక నాయకులతో కలిసి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకి ప్రభుత్వం మద్దతు ధరతో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు మధ్యవర్తులకు దళారులకు తక్కువ ధరకు పంటను అమ్ముకొని మోసపోవద్దని అన్నారు అలాగే సబ్సిడీ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మాజీ ఎంపిటిసి బంగారి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎనగంటి రవి, దాగేటి రామచంద్రం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**ముఖ్యఅతిథిగా జాటోత్ హరీష్ నాయక్ ు**

మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 23/అక్షరం న్యూస్ :-కేసముద్రం మునిసిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు జెల్లంపెల్లి శ్రీకాంత్ మాదిగ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాటోత్ హరీష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ గురువారం పుట్టినరోజు జరుపుకుంటున్న తమ్ముడు శ్రీకాంత్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సంతోషంగా జీవించాలని ఆశీర్వదించారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో జవహర్ బాయ్, ఇమామ్ బాయ్,శీలం సత్తన్న,సింగారపు అనిల్, అరుణ్,చంటి,యుగేందర్,కృష్ణ, తదితరులు పాల్గొని శ్రీకాంత్ కి శుభాకాంక్షలు తెలిపినారు.

# మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 23**

/కేసముద్రం :-కేసముద్రం మున్సిపాలిటీ అంబేద్కర్ సెంటర్లో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు జె ల్లంపల్లి శ్రీకాంత్ అధ్యక్షతన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పార్టీ జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ బిర్రు యుగేందర్ మాదిగ, పాల్గొని మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు సీజేఐ డాక్టర్ బి.ఆర్ గవాయి మీద జరిగినటువంటి పాషవిక దాడి చాలా ఘోరమని మరియు దళిత జాతికి అవమానకరమని వారు అన్నారు రానున్న రోజుల్లో దళితులకు బీసీలకు మైనారిటీలకు ఈ భారత దేశంలో రక్షణ లేకుండా పోతుందని వారు అన్నారు ఇకనైనా భారతదేశాన్ని పరిపాలిస్తున్నటువంటి బిజెపి పార్టీఈ యొక్క చర్యను వెంటనే ఖండిస్తూ సీజేఐ మీద దాడి చేసిన వ్యక్తిని మరియు అతని వెనుక ఉన్నటువంటి అగ్రకుల పెత్తందారులను మతోన్మాదులను వెంటనే గుర్తించి అత్యంత కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా ఈ యొక్క దాడిని నిరసిస్తూ నవంబర్ ఒకటవ తారీఖున హైదరాబాదులో జరుగుతున్నటువంటి నగర నిర్బంధ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రజలు కళాకారులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ముఖ్య నాయకులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అమీనాపురం నాయకులు జన్ను కృష్ణ మాదిగ, జన్ను చంటి మాదిగ,జన్ను రాజేందర్ మాదిగ, మైనారిటీ నాయకులు ఎస్ కే ఇమామలి,బీసీ నాయకులు శీలం భీష్మ, అంబేద్కర్ సంఘం టౌన్ ప్రధాన కార్యదర్శి జెల్లంపెల్లి సుధాకర్, టౌన్ మున్నూరు కాపు సంఘం నాయకులు మురళి కూరగాయల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర హమాలీలా రాకతో శాంతి భద్రతలకు వీగతం

**-స్థానిక హమాలీలకు పని భద్రత కరువు**

**-మైగ్రేషన్ ఎన్.ఓ.సి.లేని వాళ్ళను రిటర్న్ పంపించండి**

**-లేబర్ అధికారులకు ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా -ప్రధాన కార్యదర్శి కదారి సునీల్ డిమాండ్**



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 23 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో రైస్ మిల్స్ గోదాములు ప్రభుత్వ గిడ్డంగులు వాటిలో లోడింగ్ అన్లోడింగ్ పనులు నిర్వహించడానికి తెలంగాణ రాష్ట్రము జిల్లా స్థానికులతో కాకుండా బీహార్,యూపీ,మహారాష్ట్ర, చతిస్గడ్ ఒరిస్సా వెస్ట్ బెంగాల్ వివిధ రాష్ట్రాల నుండి అతి తక్కువ కూలితో బ్రోకర్ల ఏజెంట్ల ద్వారా ఒప్పందం కుదుర్చుకొని రైస్ మిల్లులో గోదాములలో నియమించడం వల్ల స్థానిక హామాలీ కార్మికులకు పని భద్రత కరువై ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన ఏం ఫలితం అని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు అంతరాష్ట్ర వలస కార్మికులు మన రాష్ట్రంకు జిల్లాకు రావాలి అంటే మైగ్రేషన్ ఎన్.ఓ.సి. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లతో పాటు ఆయా కార్మికులపై ఎలాంటి నేరాలు లేవు అని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందని లేబర్ అధికారులు చెకప్ వెంటనే చేయాలని కడారి సునీల్ డిమాండ్ చేశారు

# జాతీయస్థాయి సాఫ్ట్ బాల్‌కు గాయత్రి విద్యార్థులు



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 23 అక్షరం న్యూస్**

పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడలకు ఎంపికై జిల్లాకు మరియు పాఠశాలకు కీర్తిని తెచ్చారు ఈనెల అక్టోబర్ 18, 19న జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ క్రీడల్లో గాయత్రి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎ.లాస్యప్రియ, ఎ.మహిమ, కే.తనీష్ పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించారు వీరు రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు ఎంపికైన విద్యార్థులు నవంబర్ లో మహారాష్ట్రలో జరగనున్న జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొననున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు అద్భుత ప్రతిభను నైపుణ్యతను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ వారిని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్, బి.మంజుల పాల్గొన్నారు వీరంతా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు

# ఎన్టిపిసి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్




**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ%శీ% సందర్భంగా గురువారం ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్లో విశ్వభారతి స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఇందులో భాగంగా విద్యార్థులకు పోలీస్ విధులు మరియు చట్టాలు, పిటిషన్ మేనేజ్మెంట్,ఫింగర్ ప్రింట్స్, డయల్ 100, వెపన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ఎస్సై ఉదయకిరణ్, ఎస్సై -2 లచ్చన్న సిబ్బంది విశ్వభారతి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాంబాబు**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 23:**
రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం మండలంలోని ఆశ్వరావుపల్లి, చర్లతండా, పొట్టిగ బ్బడి తండా, మేకలగట్టు, మండేలగూడెం, దాసన్నగూడెం, సోమయ్యకుంట తండాలో ఐకేపి ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు తో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్ లోకి వరి ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందాలని వారన్నారు, రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ, 500 బోనస్ డబ్బులు కూడా రైతు ఖాతాలో వారం రోజుల లోపు జమకానున్నాయనివారుకానున్నాయని కార్యక్రమంలో నామాల బుచ్చయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తోటకూరి రమేష్, పర్మ సిద్దేశ్, బంద కుమార్, నాయకులు చెంచు రమేష్, లోనే శ్రావణ్ కుమార్, వడ్లకొండ శివప్రసాద్, ఐకేపీ ఏపీఎం ఎల్లస్వామి: సీసీలు సరోజన, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 26న అభినయ కల్చరల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 42వ కలోత్సవాలు... పోటీలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఈనెల 26న గోదావరిఖని గణపతి కళ మందిరంలోఅభినయ కల్చరల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 42వ కళోత్సవాలు నిర్వహిస్తున్నామని వ్యవస్థాపకాధ్యక్షుడు రేణిగుంట్ల రాజమౌళి తెలిపారు. ఈ వేడుకలో మొత్తం నాలుగు రకాల పోటీలను నిర్వహిస్తామని ఆయన వివరించారు ు మ్యూజికల్ చైర్ , నృత్య, వాద్య ప్రదర్శన మరియు నాటక విభాగాలు. ప్రతి పోటీ బృందాల వారీగా ఉండి, ప్రతి బృందానికి గరిష్ఠంగా 10 నిమిషాల ప్రదర్శన అవసరం అని తెలిపారు.ప్రతి పోటీలో కనీసం ఐదు బృందాలు పాల్గొనకపోతే ఆ విభాగంలో పోటీ రద్దు చేయబడుతుందని స్పష్టం చేశారు. పాల్గొనదలచిన బృందాలు అదే రోజు ఉదయం 11 గంటలకు హాజరై పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి పోటీకి సంబందించిన నమోదు / ఎంట్రీ ఫీజు కూడా ఉంటుంది అని ప్రకటించారు.బహుమతుల వివరాలు (ఫోటో ప్రకారం): ప్రతి విభాగంలో మొదటి బృందానికి నగదు బహుమతి రూ.1000 మరియు వెండి పతకం (సిల్వర్ మెడల్), రెండవ బృందానికి రూ.500, మూడవ బృందానికి రూ.300 కాకుండా బహుమతులుగా ఇవ్వబడతాయని తెలిపారు. (చివరగా ప్రతి పోటీలో ఇంకో చిన్న బహుమతి/నిర్ణయం ఉంటే ఆ రోజు ప్రకటనలో ప్రత్యేకంగా తెలియజేస్తామని రాజమౌళి పేర్కొన్నారు.)

# రామగుండం నగరపాలకంలో ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి




**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
భూ గర్భ జల సంరక్షణలో భాగంగా ఇంటింటా ఇంకుడు గుంత నిర్మించుకునేలా ప్రజలను చైతన్య పరచాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో వార్డు అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు . ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం జల శక్తి అభియాన్ లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో డిసెంబర్ 31 నాటికి పది వేల ఇంకుడు గుంతలు నిర్మించడం లక్ష్యం గా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా వార్డు అధికారులు తమ సహాయకులు , ఆర్ పి ల సహకారంతో ఇంటింటా సర్వే చేసి ఇంకుడు గుంతలు ఉన్న ఇళ్ల వివరాలు , లేని వివరాలతో పాటు , ఆ ఇంట్లో నిర్మించడానికి అవకాశం ఉందా లేదా అనే సమాచారం ఈ నెలాఖరు లోగా సేకరించి ఇవ్వాలని ఆదేశించారు. అవకాశం ఉన్న చోట నగర పాలక సంస్థ ద్వారా ఇంకుడు గుంత నిర్మి%శీ%చడం జరుగుతుందని అన్నారు. ఇంకుడు గుంత స్వయంగా నిర్మించుకోవడానికి యజమాని ముందుకు వస్తే ఆస్తి పన్నులో పది శాతం రాయితీ కి కూడా అర్హులవుతారని ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే నల్లా కనెక్షన్ వివరాలు అమృతం యాప్ లో నమోదు చేయాలని అన్నారు . పైలట్ ప్రాజెక్ట్ కింద ఎన్ టి పి సి హెలిపాడ్ ట్యాంక్ పరిధిలో త్వరలో 24 గంటల మంచి నీరు అందించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , నగర పాలక సంస్థ సూపరి%శీ%టెండింగ్ ఇంజనీర్ గురువీర , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఎ సి పి శ్రీ హరి ఆర్ ఓ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


# ఐపీఓకు స్విగ్గీ రెడీ.. సెబీ రహస్య మార్గంలో దరఖాస్తు




దిల్లీ: ఫుడ్ డెలివరీ స్టార్టప్ స్విగ్గీ ఐపీఓకు సిద్ధమైంది. ఇప్పటికే వాటాదారుల నుంచి అనుమతి పొందిన ఆ సంస్థ.. తాజాగా సెబీకి పబ్లిక్ ఆఫర్‌కు సంబంధించిన ముసాయిదా పత్రాలు సమర్పించినట్లు తెలిసింది.ఇందుకోసం కాన్ఫిడెన్షియల్ మార్గాన్ని స్విగ్గీ ఎంచుకుంది. అంటే కంపెనీ వెల్లడించేంత వరకు ఐపీఓకు సంబంధించిన వివరాలేవీ ప్రజలకు అందుబాటులో ఉండవు.సాధారణంగా ఏదైనా సంస్థ ఐపీఓ కోసం ముసాయిదా పత్రాలతో సెబీకి దరఖాస్తు చేసుకుంటే ప్రజలకు ఆ వివరాలు అందుబాటులోకి వస్తాయి. ఒకసారి ఐపీఓకు సెబీ ఆమోదం తెలిపిన తర్వాత 12 నెలల వరకు అది చెల్లుబాటు అవుతుంది. అయితే, 2022 నవంబర్‌లో తొలిసారి కాన్ఫిడెన్షియల్ మార్గాన్ని సెబీ తీసుకొచ్చింది. ఈ మార్గంలో అందిన దరఖాస్తులను సెబీ పరిశీలించి ఆమోదం తెలుపుతుంది. ఒకసారి ఆమోదం పొందాక 18 నెలల పాటు చెల్లుబాటవుతుంది.గతంలో టాటా గ్రూప్‌నకు చెందిన టాటా ప్లే ఈ మార్గంలో తొలిసారి ముసాయిదా పత్రాలను సెబీకి సమర్పించింది. స్టార్టప్ సంస్థ అయిన ఓయో కూడా ఇదే మార్గంలో దరఖాస్తు చేసుకుంది. తాజాగా స్విగ్గీ కూడా అదే బాటలో పయనిస్తుండడం గమనార్హం. ఈ ఐపీఓ ద్వారా రూ.10,400 కోట్ల వరకు సమీకరించాలని స్విగ్గీ భావిస్తోంది. ఇందులో రూ.3750 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా, రూ.6,664 కోట్లు ఆఫర్ సేల్ పద్ధతిన విక్రయించనున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.750 కోట్లు సమీకరించాలని చూస్తోంది.

## మీ బ్లడ్ గ్రూప్ ఏంటి..?

### చికెన్, మటన్ విషయంలో జాగ్రత్త..!



చికెన్ అనేది చాలా మంది ఇష్టపడే ఆహారం, కానీ తరచుగా తీసుకోవడం ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారవచ్చు. ప్రతి బ్లెడ్ గ్రూపుకు అనుగుణంగా ఆహారాన్ని ఎంచుకోవడం ముఖ్యం. బ్లడ్ గ్రూప్ వారికి మాంసం జీర్ణించడం కష్టమవుతుంది కాబట్టి వారు చికెన్ తినడాన్ని తగ్గించాలి. బ్లడ్ గ్రూప్ ఉన్నవారు అన్ని ఆహారాలను తినవచ్చు. బ్లడ్ గ్రూప్‌ల వారు చికెన్, మటన్‌ను సమతుల్యంగా తినాలి. తరచూ చికెన్ తినడం వల్ల జీర్ణ సమస్యలు, కొలెస్ట్రాల్ వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందుకే మీ బ్లడ్ గ్రూప్‌ను బట్టి ఆహార నియమాలను పాటించడం మంచిది. చికెన్ అంటే ఇష్టపడని వాళ్లు ఉండరు. అసలు చికెన్ వండుతుంటే వచ్చే స్మెల్ కి నోరూరిపోతుంది అంతే. దీనితో చేసే రకరకాల వంటకాలకి తినకుండ అస్సలు ఉండలేము. అయితే మనం తెలుసుకోవాల్సిన ఒక విషయం ఉంది. తరచుగా చికెన్ తినడం ఆరోగ్యానికి హాని కలిగించే అవకాశాలు కూడా ఉన్నాయట. కొన్ని బ్లడ్ గ్రూప్‌ల వారికి చికెన్ తరచుగా తినడం తగ్గించడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. మిగతా వివరాలు తెలుసుకునే ముందు మీ బ్లడ్ గ్రూప్‌కు సరిపోయే ఆహారం ఎలా నిర్ణయించుకోవాలో కూడా తెలుసుకుందాం. బ్లడ్ గ్రూప్ ప్రకారం ఆహారం మీ బ్లడ్ గ్రూప్ ఆధారంగా ఆహారం తినడం ద్వారా శరీరానికి సరైన పోషకాలు అందుతాయి. బ్లడ్ గ్రూప్‌ను అనుసరించి తినే ఆహారం శరీరానికి వేగంగా జీర్ణం అవుతుంది. చికెన్‌కి కూడా ఇది వర్తిస్తుంది. అందరూ చికెన్, మటన్‌ను సులభంగా జీర్ణించుకోలేరు.

# వండిన అన్నం నీరు ఊబకాయం సమస్యను దూరం చేస్తుందా?



ఉడకబెట్టిన అన్నం నీటిని తాగడం ద్వారా శరీరంలోని విషపూరిత అంశాలు సులభంగా తొలగించబడతాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది ఒకటి కాదు, అనేక ప్రయోజనాలను కలిగి ఉంది. అటువంటి పరిస్థితిలో వండిన అన్నం నీరు ఎందుకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందో, స్థూలకాయాన్ని ఎలా తగ్గిస్తుందో తెలుసుకుందాం.. మీరు కూడా ఊబకాయంతో ఇబ్బంది పడుతున్నారా? ఎన్నో ప్రయత్నాలు చేసినా ఊబకాయం తగ్గడం లేదు. అటువంటి పరిస్థితిలో మీరు ఖచ్చితంగా వండిన అన్నం నీటిని తాగేందుకు ప్రయత్నించాలి. అన్నం శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. దీన్ని మరిగించిన తర్వాత బయటకు వచ్చే నీరు పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఊబకాయాన్ని తగ్గించుకోవాలనుకున్నప్పుడు. అయితే దీని వల్ల కలిగే ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు. ఉడకబెట్టిన అన్నం నీటిని తాగడం ద్వారా శరీరంలోని విషపూరిత అంశాలు సులభంగా

తొలగించబడతాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది ఒకటి కాదు, అనేక ప్రయోజనాలను కలిగి ఉంది. అటువంటి పరిస్థితిలో వండిన అన్నం నీరు ఎందుకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందో, స్థూలకాయాన్ని ఎలా తగ్గిస్తుందో తెలుసుకుందాం.. ఉడికించిన బియ్యం నీటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే కడుపులోని మంచి బ్యాక్టీరియాను సక్రియం చేస్తుంది. డైటీషియన్లు, పోషకాహార నిపుణుల ప్రకారం, బియ్యం నీటిలో 75-80% స్టార్చ్ ఉంటుంది. అమైనో ఆమ్లాలు, బి విటమిన్లు, విటమిన్ ఇ,

యాంటీఆక్సిడెంట్లు, మెగ్నీషియం, ఫైబర్, జింక్, మాంగనీస్ కూడా ఇందులో ఉన్నాయి. ఇవి ఆరోగ్యానికి, చర్మం, జుట్టుకు మేలు చేస్తాయి. ఇందులో ఉండే విటమిన్లు, మినరల్స్ పొట్ట ఆరోగ్యానికి అవసరమైన ప్రోబయోటిక్స్‌ను సమతుల్యం చేస్తాయి.ఉడకబెట్టిన అన్నంలోని నీరు శరీరంలో నిర్జలీకరణాన్ని అనుమతించదు. ఇది చాలా తేలికైనది. దీని కారణంగా, బరువు తగ్గడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీన్ని తాగడం వల్ల కొవ్వు పోతుంది. ఊబకాయం త్వరగా తగ్గుతుంది. కడుపు సంబంధిత సమస్యలకు ఇది దివ్యౌషధం. అజీర్ణం, విరేచనాలు, వాంతులు వంటి సమస్యల నుంచి వెంటనే ఉపశమనం పొందవచ్చు. బరువు తగ్గాలని, ఊబకాయం తగ్గాలంటే రోజూ కాచిన అన్నం నీళ్లు తాగండి. ఈ నీటిలో కేలరీల పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. దీన్ని తాగడం వల్ల మీ శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు సులభంగా కరుగుతుంది. దీని కోసం అన్నం వండెటప్పుడు బియ్యంలో ఎక్కువ నీరు కలపండి. అన్నం ఉడికిన తర్వాత వడకట్టి చల్లార్చి తాగాలి. బరువు తగ్గడానికి

## బెల్లం వర్సెస్ పంచదార ఏది ఆరోగ్యానికి మంచిది..?

### బెల్లం తింటే కిడ్నీలు పాడవుతాయా..?



బెల్లం మన సంప్రదాయ ఆహారంలో చాలా ముఖ్యమైనది. ఇది సహజంగా తీయగా ఉండి ఆరోగ్యానికి కూడా మంచిదని చాలా మంది నమ్ముతారు. అయితే ఇటీవల బెల్లం తింటే కిడ్నీలు దెబ్బతింటాయి అనే మాట ప్రచారం అవుతోంది. ఇది నిజమేనా..? లేక ఇది కేవలం అపోహ మాత్రమేనా..? అసలు వాస్తవం ఏంటి అనేది ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.బెల్లం చెరకు రసం లేదా తాటి రసం నుండి తయారవుతుంది. ఇది శుద్ధి చేయని సహజ తీపి పదార్థం కాబట్టి ఇందులో ఖనిజాలు, విటమిన్లు సహజంగా ఉంటాయి. బెల్లంలో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తిని అందించడంతో పాటు, జీర్ణక్రియను మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది.ఆరోగ్య ప్రయోజనాలుజీర్ణ వ్యవస్థకు మేలు.. బెల్లం తినడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరచి మలబద్ధకాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.శక్తిని అందించే సహజమైన మూలం.. దీంట్లో గ్లూకోజ్, సుక్రోజ్ ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అలసటగా ఉన్నప్పుడు కొద్దిగా బెల్లం తింటే శరీరానికి ఉత్సాహం వస్తుంది.రక్తహీనత నివారణ.. బెల్లంలో ఐరన్ ఎక్కువగా ఉండటం వల్ల ఇది హీమోగ్లోబిన్ స్థాయిని పెంచి రక్తహీనత సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది.రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. దీంట్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల శరీరాన్ని హానికరమైన టాక్సిన్స్ నుంచి రక్షిస్తుంది.కాలేయాన్ని శుభ్రపరుస్తుంది.. బెల్లం నేచురల్ డిటాక్సిఫైయింగ్ ఏజెంట్‌గా పని చేస్తుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరచి ఆరోగ్యంగా ఉంచుతుంది.కిడ్నీలకు హానికరమా..?బెల్లం అధికంగా తీసుకోవడం వల్ల సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది.బెల్లంలో సహజంగా చక్కెర ఉండటంతో దీన్ని అధికంగా తీసుకుంటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరిగే అవకాశం ఉంటుంది.

డయాబెటిస్ ఉన్నవారు బెల్లం ఎక్కువగా తింటే అది కిడ్నీలపై ఒత్తిడిని పెంచి దీర్ఘకాలికంగా సమస్యలను పెంచొచ్చు.బెల్లంలో పొటాషియం ఉంటుంది. కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న వారిలో పొటాషియం స్థాయిలు పెరిగితే అది హానికరం కావచ్చు.లిమిటెడ్ గా తీసుకోవడంఏ ఆహారమైనా మితంగా తీసుకుంటే మంచిది. రోజుకు 1-2 టేబుల్ స్పూన్ల బెల్లం తీసుకోవడం సాధారణంగా సురక్షితం. అయితే డయాబెటిస్ ఉన్నవారు లేదా కిడ్నీ సమస్యలు ఉన్నవారు డాక్టర్‌ను సంప్రదించాకే దీన్ని తీసుకోవడం మంచిది.నకిలీ బెల్లం కొన్ని చోట్ల రసాయనాల ద్వారా తయారైన లేదా కల్తీ చేసిన బెల్లాన్ని విక్రయిస్తున్నారు. ఆక్సిటోసిన్, సోడియం బైసల్ఫైట్ వంటి రసాయనాలను ఉపయోగించి తక్కువ నాణ్యత కలిగిన బెల్లం తయారు చేయడం జరుగుతోంది. ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. కాబట్టి నాణ్యమైన సహజంగా తయారైన బెల్లాన్ని మాత్రమే ఉపయోగించడం చాలా ముఖ్యం.

# వంట నూనెల్లో ది బెస్ట్ ఆయిల్ ఇది..

## దీన్ని వాడారంటే మీకు ఎలాంటి వ్యాధులు ఉండవు..!

చాలా మంది వంట చేసందుకు రిఫైన్డ్ నూనెలను ఉపయోగిస్తుంటారు. రిఫైన్డ్ పల్లి నూనె, పొద్దు తిరుగుడు విత్తనాల నూనె, బ్రాన్ ఆయిల్‌ను వాడుతారు. కానీ రీఫైన్ చేయబడిన వంట నూనెలు మన ఆరోగ్యానికి మంచివి కావని, గానుగలో ఆడించిన నూనెలను వాడితేనే మంచి జరుగుతుందని వైద్యులు చెబుతుంటారు. రీఫైన్ చేయబడిన నూనెలను ఒక ఉష్ణోగ్రత వద్దకు వేడి చేస్తే వాటిల్లో హానికారక సమ్మేళనాల పరిమాణం పెరుగుతుంది. అలాంటి నూనెలను మళ్లీ మళ్లీ వేడి చేసి వాడితే ఆ సమ్మేళనాల పరిమాణం మరింత పెరిగి అవి మన శరీరంలో చేరి మనకు తీవ్రమైన అనారోగ్యాలను కలగజేస్తాయి. అదే గానుగలో ఆడించిన నూనెలు అయితే అంత త్వరగా సమ్మేళనాలను ఏర్పరచవు. కాబట్టి గానుగలో ఆడించిన నూనెలను వాడాలని సూచిస్తుంటారు. అయితే అలాంటి నూనెల్లో ఆలివ్ నూనె కూడా ఒకటి. సాధారణంగా ఆలివ్ నూనె మనకు రీఫైన్డ్ చేయబడినది లభించదు. దీన్ని గానుగలో ఎలాగైతే తయారు చేస్తారో దాదాపుగా అదే క్వాలిటీతో మనకు లభిస్తుంది. దీన్నే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ అని కూడా పిలుస్తారు. ఈ క్రమంలో ఇలాంట ఆలివ్ ఆయిల్‌ను వాడితే ఎంతో మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.



**గుండె ఆరోగ్యానికి.. ఆలివ్ ఆయిల్‌లో 73 శాతం ఓలియిక యాసిడ్ ఉంటుంది. ఇది ఒక మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుని క్యాన్సర్ రాకుండా చూస్తుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఆలివ్ నూనెలో పాలిఫినాల్స్, విటమిన్ ఇ, కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి.**

గుండె ఆరోగ్యానికి.. ఆలివ్ ఆయిల్‌లో 73 శాతం ఓలియిక యాసిడ్ ఉంటుంది. ఇది ఒక మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుని క్యాన్సర్ రాకుండా చూస్తుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఆలివ్ నూనెలో పాలిఫినాల్స్, విటమిన్ ఇ, కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌న నిర్మూలిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్యంలో మతిమరుపు రాకుండా అడ్డుకోవచ్చు.

హైబీపీ తగ్గేందుకు..ఆలివ్ ఆయిల్‌లో ఓలియోకాంథల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కనుక ఆలివ్ ఆయిల్‌ను వాడితే నొప్పులను తగ్గిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్, మెటబాలిక్ సిండ్రోమ్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆలివ్ ఆయిల్ రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారు ఆలివ్ ఆయిల్‌ను వాడుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఆలివ్ ఆయిల్‌ను వాడితే రక్త నాళాల్లో ఏర్పడే క్లాట్స్‌ను కరిగించవచ్చు. దీంతో హార్ట్ ఎటాక్, స్ట్రోక్స్ రాకుండా నివారించవచ్చు. అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారు ఆలివ్ ఆయిల్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇది మెటబాలిజంను మెరుగు పరుస్తుంది. క్యాలరీలను ఖర్చు చేసి కొవ్వును కరిగిస్తుంది. దీంతో బరువు తగ్గుతారు.

టైప్ 2 దయాబెటిస్‌కు..టైప్ 2 దయాబెటిస్ ఉన్నవారు ఆలివ్ ఆయిల్‌ను వాడుతుంటే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుందని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఆలివ్ ఆయిల్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇది జీర్ణ వ్యవస్థలో ఉండే పురుగులను నాశనం చేస్తుంది. జీర్ణాశయ అల్సర్లను తగ్గిస్తుంది. ఇలా ఆలివ్ ఆయిల్‌తో అనేక ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని వంటల్లో ఉపయోగించవచ్చు. లేదా నేరుగా రాత్రి పూట ఒక టీస్పూన్ మోతాదులో తీసుకోవచ్చు. లేదా జుట్టు, చర్మానికి కూడా అప్లై చేయవచ్చు. దీంతో శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు.

# తరచూ బిర్యానీని తింటున్నారా..?

## అయితే రోగాలకు స్వాగతం పలుకుతున్నట్లే..!

ప్రస్తుతం దేశంలో ఏ మారుమూల ప్రాంతానికి వెళ్లినా సరే ప్రజలు నాన్ వెజ్ రుచులను విడిచిపెట్టకుండా తింటున్నారు. ఇన్ స్టాగ్రామ్‌లో రీల్స్ లేదా యూట్యూబ్‌లో షార్ట్స్‌ను చూస్తున్న నెటిజన్లు వాటిల్లో వచ్చే ఫుడ్ వీడియోలను చూసి మైమరిచిపోతున్నారు. ఆ ఫుడ్స్‌ను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే చాలా వరకు రెస్టారెంట్లలో అనేక నాన్ వెజ్ వెరైటీలతోపాటు బిర్యానీ వెరైటీలు కూడా లభిస్తున్నాయి. అయితే ఘుమ ఘుమలాడే బిర్యానీని తినడం వరకు బాగానే ఉంటుంది. కానీ దాని రుచికి దాసోహం అయిపోయి బానిసగా మారితేనే కష్టం. ఎందుకంటే ఎప్పుడో ఒకసారి జిహ్వా చాపల్యం తీర్చుకునేందుకు బిర్యానీని టేస్ట్ చేయవచ్చు. కానీ తరచూ బిర్యానీని తింటే అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బిర్యానీని తరచూ తినడం మంచిది కాదని వారు సూచిస్తున్నారు.అధికంగా క్యాలరీలు..బిర్యానీలో అధికంగా క్యాలరీలు ఉంటాయి.

ఏ రకానికి చెందిన బిర్యానీ అయినా సరే కొంచెం అటు ఇటుగా క్యాలరీలు మాత్రం అధికంగానే ఉంటాయి. బిర్యానీ తయారీలో బియ్యం, మాంసం, నెయ్యి, అధికంగా నూనె, జీడిపప్పు వంటి వాటిని వాడుతారు. ఇవన్నీ అధికంగా క్యాలరీలను కలిగి ఉండే ఆహారాలే. కనుక బిర్యానీని తరచూ తింటే మన శరీరంలో పెద్ద ఎత్తున క్యాలరీలు చేరుతాయి. ఇవి కొవ్వుగా మారుతాయి. ఈ క్రమంలో తరచూ బిర్యానీని తింటే అధికంగా బరువు పెరిగిపోతారు. వ్యాయామం లేదా శారీరక శ్రమ చేస్తే ఓకే. లేదంటే తరచూ బిర్యానీని తింటే స్థూలకాయం వస్తుంది. ఇది టైప్ 2 దయాబెటిస్, గుండె జబ్బులు, లివర్ వ్యాధులకు కారణం అవుతుంది.

గుండె జబ్బులు వచ్చే ప్రమాదం..బిర్యానీలో కొవ్వులు అధికంగా ఉంటాయి. బిర్యానీలో అనారోగ్యకరమైన ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. వండే వారు నాణ్యత లేని నెయ్యి లేదా పామాయిల్ వంటి వాటిని వాడితే అలాంటి బిర్యానీలో కొవ్వులు ఇంకా అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను పెంచుతాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. రక్త నాళాల్లో కొవ్వు చేరుతుంది. ఇది హార్ట్ ఎటాక్‌లకు కారణం అవుతుంది. బిర్యానీలో ఉప్పు అధికంగా ఉంటుంది. ఇందులో సోడియం ఉంటుంది కనుక బిర్యానీని తరచూ తింటే మన శరీరంలో సోడియం స్థాయిలు సైతం పెరుగుతాయి. దీంతో బీపీ పెరుగుతుంది. ఇది హార్ట్ స్ట్రోక్‌లకు కారణం అవుతుంది. అలాగే కిడ్నీలపై భారం పడుతుంది. దీర్ఘకాలంలో కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంటుంది.

జీర్ణ వ్యవస్థకు చేటు..బిర్యానీని అధికంగా తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి ఏర్పడుతుంది. కడుపు ఉబ్బరం, అసిడిటీ, గుండెలలో మంట, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. అలాగే బిర్యానీలో ఉండే మసాలాల కారణంగా కొందరికి పొట్టలో తీవ్ర అసౌకర్యం ఏర్పడుతుంది. ఇది విరేచనాలను కూడా కలిగిస్తుంది. బిర్యానీని తరచూ అధికంగా తినడం వల్ల జీవన శైలి సంబంధ వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా టైప్ 2 దయాబెటిస్‌తోపాటు గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, ఫ్యాటీ లివర్ వ్యాధి వచ్చే ప్రమాదం పెరుగుతుందని అంటున్నారు. బిర్యానీని తింటే కొందరికి పోషకాలు సరిగ్గా లభించవు. దీంతో పోషకాహార లోపం ఏర్పడే అవకాశం కూడా ఉంటుంది. కనుక బిర్యానీని తరచూ తినకూడదని, ఎప్పుడో ఒకసారి అయితే ఫర్వాలేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.





# షుగర్ ఉన్నవారికి దివ్య ఔషధం ఈ పండ్లు..

అరటి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ప్రత్యేకంగా వీటికి ఒక సీజన్ అంటూ ఏమీ ఉండదు. అనారోగ్యంగా ఉన్నవారు చాలా మంది అరటి పండ్లను శక్తి కోసం తింటారు. దీంతో రోగం నుంచి త్వరగా కోలుకోవచ్చని భావిస్తారు. అరటి పండ్లను తినడం వల్ల శక్తి లభించడమే కాక పోషకాలు కూడా అందుతాయి. క్రీడాకారులు సైతం తక్షణ శక్తి కోసం అరటి పండ్లను తింటుంటారు. అయితే మనకు సాధారణంగా లభించేవి పసుపు రంగులో ఉండే అరటి పండ్లు. కానీ ఈ పండ్లలోనూ అనేక రకాల వెరైటీలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో ఒక రకమే ఎరుగు రంగు అరటి పండ్లు. ఇవి కూడా మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే ఎరుపు రంగు అరటి పండ్లను తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి, పసుపు రంగు పండ్లకు, వీటికి తేడా ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.పోషకాలు అధికం..ఎరుపు రంగు అరటి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో కెరోటినాయిడ్స్, ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే ఈ అరటి పండ్ల తొక్క ఎరుపు రంగులో ఉంటుంది. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల వల్ల వీటి తొక్కకు ఎరుపు రంగు ఉంటుంది. అందువల్ల ఎరుపు రంగు అరటి పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు. దగ్గు, జలుబు తగ్గుతాయి. శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, అంతర్గత వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె జబ్బులు, ఇతర ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఎరుపు రంగు అరటి పండ్లలో విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది.

కంటి చూపు పెరిగేందుకు..ఈ అరటి పండ్లలో అనేక రకాల విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ బి6 ఉంటుంది. ఇది మెటబాలిజంను మెరుగు పరుస్తుంది. క్యాలరీలు ఖర్చయ్యేలా చేస్తుంది. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. ఈ పండ్లలో అధికంగా ఉండే బీటా కెరోటిన్ మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఎరుపు రంగు అరటి పండ్లలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్తస్రావం జరగకుండా సురక్షితంగా ఉండవచ్చు.డయాబెటిస్ సమస్యకు..ఎరుపు రంగు అరటి పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఈ పండ్లలో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. ఎరుపు రంగు అరటి పండ్లలో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంతోపాటు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ శక్తి పెరుగుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. పసుపు రంగులో ఉండే అరటి పండ్లను తింటే షుగర్ లెవల్స్ పెరుగుతాయి. కానీ ఎరుపు రంగు అరటి పండ్లను తింటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఎందుకంటే వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ తక్కువగా ఉంటుంది. పైగా యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి కనుక ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీంతో దయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా ఎరుపు రంగు అరటి పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# స్ట్రాబెర్రీలను అంత తేలిగ్గా తీసుకోకండి.. వీటితో కలిగే లాభాలు



స్టాబెర్రీలను చాలా మంది తేలిగ్గా తీసుకుంటారు. కానీ వీటి వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే మాత్రం ఎవరూ వీటిని అంత సులభంగా విడిచిపెట్టరు. స్ట్రాబెర్రీలు రుచిగా ఉండడమే కాదు మనకు కావల్సిన అనేక పోషకాలను అందిస్తాయి. స్ట్రాబెర్రీలను పోషకాలకు నిలయంగా చెప్పవచ్చు. వీటిల్లో విటమిన్లు, మినరల్స్, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవన్నీ మనకు ఎన్నో రకాలుగా ప్రయోజనాలను అందిస్తాయి. కనుక స్ట్రాబెర్రీలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది. స్ట్రాబెర్రీలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. రోజుకు ఒక కప్పు స్ట్రాబెర్రీలను తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో దాదాపుగా 98 శాతం వరకు లభిస్తుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేందుకు సహాయం చేస్తుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. గాయాలు, పుండ్లు త్వరగా మానిపోతాయి.కొలెస్ట్రాల్‌కు చెక్..స్ట్రాబెర్రీలు ఎరుపు రంగులో ఉండేందుకు కారణం వాటిల్లో ఉండే ఆంథో సయనిన్స్ అని చెప్పవచ్చు. ఆంథోసయనిన్స్ ఒక రకమైన యాంటీ ఆక్సిడెంట్ జాబితాకు చెందుతాయి. ఫ్లేవనాయిడ్స్ జాబితాకు ఇవి చెందుతాయి. అలాగే స్ట్రాబెర్రీలలో ఎల్లాజిక్ యాసిడ్ ఉంటుంది. క్వర్సెటిన్, పాలిఫినాల్స్ కూడా అధికంగానే ఉంటాయి. స్ట్రాబెర్రీలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గించడంలో సహాయం చేస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. స్ట్రాబెర్రీలలో ఉండే ఆంథో సయనిన్స్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగు పరుస్తాయి. రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి.గుండె ఆరోగ్యానికి..స్ట్రాబెర్రీలలో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు రక్త నాళాలు వాపులకు గురి కాకుండా చూస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. తరచూ స్ట్రాబెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే హార్ట్ స్ట్రోక్స్ వచ్చే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. స్ట్రాబెర్రీలు రుచికి తియ్యగా ఉంటాయి. అయినప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ తక్కువగా ఉంటుంది. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. స్ట్రాబెర్రీలలో ఉండే పలు సమ్మేళనాలు ఇన్సులిన్‌ను శరీరం సక్రమంగా ఉపయోగించుకునేలా చేస్తాయి. కనుక స్ట్రాబెర్రీలను తింటే షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. దయాబెటిస్ అదుపులో ఉంటుంది.జీర్ణ వ్యవస్థకు..స్ట్రాబెర్రీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఒక కప్పు స్ట్రాబెర్రీలను తింటే సుమారుగా 3 గ్రాముల మేర ఫైబర్‌ను పొందవచ్చు. ఇది మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. ఈ పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. అందువల్ల ఈ పండ్లను తింటే జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. స్ట్రాబెర్రీలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలు మెదడు కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఈ పండ్లలో ఉండే ఫ్లేవనాయిడ్స్ మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. తరచూ స్ట్రాబెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే మెదడు యాక్టివ్‌గా ఉండడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. నాడీ సంబంధ వ్యాధులు రాకుండా ఉంటాయి. ముఖ్యంగా వృద్ధాప్యంలో వచ్చే అల్జీమర్స్ రాకుండా చూసుకోవచ్చు.

# భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

- సిరీస్ కోల్పోయిన టీమ్ఇండియా
- సిరీస్ వశం చేసుకున్న ఆసీస్
- ఆదుకున్న రోహిత్, అయ్యర్!
- మరోసారి విఫలమైన కోహ్లి




ఆస్ట్రేలియా పర్యటనలో భారత్?కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలోనూ టీమ్ఇండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్?లో ఆసీస్ 2 వికెట్ల తేడాతో నెగ్గింది. 265 పరుగుల లక్ష్య టార్గెట్?ను ఆసీస్ 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కూపర్ కొనోలీ (61 పరుగులు), మ్యాథ్యూ షార్ట్ (74 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో మిచెల్ ఓవెన్ (36 పరుగులు) మెరుపులు మెరిపించాడు. దీంతో ఆసీస్ 46.3 ఓవర్లలోనే టార్గెట్ అందుకుంది. భారత్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలో 2 వికెట్లు దక్కించుకున్నారు. అక్షర్ పటేల్, సిరాజ్ చెరో? 1 వికెట్ పడగొట్టాడు. తాజా ఫలితంతో మూడు వన్డేల సిరీస్?ను ఆస్ట్రేలియా ఇంకో మ్యాచ్? మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంది. గత ఆదివారం పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్?లో 7 వికెట్ల తేడాతో నెగ్గిన ఆసీస్, తాజాగా అడిలైడ్ లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. దీంతో సిరీస్?లో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. ఇక చివరిదైన నామమాత్రపు వన్డే అక్టోబర్ 25 (శనివారం) జరగనుంది. ఈ మ్యాచ్?కు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ వేదిక కానుంది. ఆసీస్ పర్యటనకు వెళ్లిన భారత్ కనీసం ఈ మ్యాచ్?లనైనా నెగ్గి పరువు కాపాడుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని మాజీ క్రికెటర్లు చేసిన సూచనలు పట్టించుకోకుండా సేమ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగిన గంభీర్ తగిన మూల్యం చెల్లించుకున్నాడు. ఆసీస్ స్పిన్నర్ ఆడమ్ జంపా 4 వికెట్లతో భారత్ పతనాన్ని శాసిస్తే.. భారత స్పిన్ ఆల్‌రౌండర్లు మూడు వికెట్లు మాత్రమే పడగొట్టారు. కుల్దీప్ యాదవ్ ఉండి ఉంటే మ్యాచ్ ఫలితం మరోలా ఉండేది. శుభ్‌మన్ గిల్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టాస్ ఓడిపోయాడు. ఇది కూడా భారత ఓటమికి కారణమైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సలతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించగా.. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. విరాట్ కోహ్లీ(0) మరోసారి తీవ్రంగా నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా 46.2 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసి గెలుపొందింది. మాథ్యూ షార్ట్(78 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 74), కూపర్ కన్నోలీ(51 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 57 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, మహమ్మద్ సిరాజ్ చెరో వికెట్ పడగొట్టారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే సిడ్నీ వేదికగా శనివారం జరగనుంది. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వరుసగా రెండు పరాజయాలు ఎదుర్కోవడంతో పాటు తొలి సిరీస్‌ను కోల్పోయాడు. ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో టీమిండియా 265 పరుగుల లక్ష్యాన్ని నమోదు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సలతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది. ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు అక్షర్ పటేల్ తనదైన బ్యాటింగ్‌తో చెలరేగాడు. హాఫ్ సెంచరీకి చేరువైన అతన్ని జంపా పెవిలియన్ చేర్చాడు. నితీష్ కుమార్ రెడ్డి(8) నిరాశపర్చగా.. అర్ష్‌దీప్ సింగ్ సాయంతో హర్షిత్ రాణా జట్టు స్కోర్‌ను 250 ధాటించాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ(73) జట్టును ఆదుకున్నాడు. 74 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. మూడో వికెట్‌కు 118 పరుగులు జోడించాడు. మూడు మ్యాచ్‌ల వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌లో అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డే సిరీస్‌లో భారత్ 264 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో భయంకరంగా కనిపించింది, ముఖ్యంగా ఈ పర్యటనకు చాలా విరామం తర్వాత రోహిత్ శర్మ మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మ్యాచ్‌లో దుమ్మురేపాడు. రాణించాల్సిన విరాట్ కోహ్లీ, గిల్ ఫెయిల్ అయినా రోహిత్ శర్మ-శ్రేయస్ అయ్యర్ మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచిన తర్వాత భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించారు. ఓపెనర్లు శుభ్‌మాన్ గిల్, రోహిత్ శర్మ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అయితే స్కోరు బోర్డుపై పరుగులు లేవని కెప్టెన్ ధాటిగా ఆడే ప్రయత్నంలో అవుట్ అయ్యాడు. తర్వాత విరాట్ కోహ్లీ పరుగులు చేయకుండానే వెనుదగిరిగాడు. కానీ రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్ చక్కదిద్దారు. స్థిరమైన భాగస్వామ్యాన్ని నిర్మించారు. రోహిత్ 97 బంతుల్లో 73 పరుగులు, శ్రేయస్ 77 బంతుల్లో 61 పరుగులు చేశారు. అయితే వారు ఔటైన తర్వాత, వికెట్లు చాలా త్వరత్వరగా పడిపోయాయి. డెత్ ఓవర్లలో హర్షిత్ రాణా,అక్షర్ పటేల్ ధాటిగా ఆడి జట్టు స్కోరును 264 పరుగులకు చేర్చారు. రెండో మ్యాచ్‌ను సొంతం చేసుకోవాలనే కసి భారత బౌలర్లలో ఏ కోశాన కనిపించలేదు. ప్రారంభం నుంచి బ్యాటర్లను నియంత్రించలేకపోయారు. ఆఖరులో సత్తా చాటినా కానీ అప్పటికే పరిస్థితి చేయిదాటిపోయింది. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలా రెండేసి వికెట్లు తీయగా.. తెలంగాణ పోరడు మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. మ్యాచ్‌ను కోల్పోయిన భారత్‌ను సిరీస్‌ను కూడా చేజార్చుకుంది. ఎల్లుండి జరగనున్న మూడో వన్డేలో విజయం సాధిస్తే పరువు నిలబెట్టుకున్నట్టు ఉంటుంది. మరి టీమిండయా ఏం చేస్తుందో వేచి చూడాలి.

# బీచ్‌లో మడొన్నా సెబాస్టియన్ అందాల ఆరబోత



ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో హీటెక్కించేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. దీంతో ఈ బ్యూటీ అందం రోజు రోజుకీ పెరుగుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు.. ఈ బ్యూటీకి రోజు రోజుకీ ఫాలోవర్స్ సైతం పెరిగిపోతున్నారు. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటిస్తుంది. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రేమమ్ సినిమాతో తొలిసారిగా వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది. ఎక్కువగా తమిళం, మలయాళం భాషలలో నటించింది. ప్రస్తుతం ప్రభాస్, సందీప్ రెడ్డి కాంబోలో రాబోతున్న స్పిరిట్ చిత్రంలోనూ కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.



# ఆకనపల్లి గ్రామంలో మల్లన్న స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లి గ్రామ శివారులో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ చల్ల మల్లన్న స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు గురువారం ప్రారంభించారు. ఆకనపల్లి గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు ఆలయ పునర్నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఠాగూర్ అయోధ్య సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయోధ్య సింగ్ మాట్లాడుతూ గ్రామ పెద్దలు ప్రజలు గ్రామస్తుల సహకారంతో చల్ల మల్లన్న స్వామి వారి ఆలయ పునర్నిర్మాణం ఎటువంటి ఆటంకం లేకుండా జరగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ తిరుపతి నాయక్ గిట్ల శంకర్ రెడ్డి మడ్డి తిరుపతి గౌడ్ గ్రామ మాజీ సర్పంచ్ మెరుగు పోశం మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


# గ్రీన్ శారీలో మెహరీన్ మెరుపులు



టాలీవుడ్ యంగ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు టాలీవుడ్‌లో చాలా సినిమాలే చేసింది కానీ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది అడపాదడపా సినిమాలు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ ఫుల్ బిజీ అయిపోతుంది. మెహ్రీన్ ఫిర్జాదా, 2016లో వచ్చిన కృష్ణగాడి వీర ప్రేమగాథ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది, తన ఫస్ట్ సినిమాతోనే అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. తన క్యూట్ క్యూట్ ఎక్స్ప్రెషన్స్‌తో అందరినీ తనవైపు లాక్కుంది. ఆ తర్వాత ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఇక ఈ సినిమా తర్వాత మెహ్రీన్‌కు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో వరస సినిమాలతో ఫుల్ బిజీ అవుతుంది, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఎవరూ ఊహించని విధంగా ఈ ముద్దుగుమ్మ కెరీర్ డౌన్ ఫాలోఅయ్యింది. మొదటి సినిమా సూపర్ హిట్ అందుకుంది. తర్వాత చేసిన సినిమాల్లో చాలా వరకు ఫ్లాప్ అయ్యాయి. మహానుభావుడు, ఎఫ్2, ఎఫ్3 వంటివి మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు కూడా ఆఫర్స్ రావడమే కరువైపోయింది. దీంతో ఈ బ్యూటీ బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా గ్రీన్ కలర్ శారీలో అందంగా ముస్తాబై, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.




# కేథార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించిన సారాఅలీఖాన్



బాలీవుడ్ నటి సారా అలీ ఖాన్ మరోసారి ఉత్తరాఖండ్‌లోని పవిత్ర కేదార్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకున్నారు. తాజాగా దర్శనం చేసుకున్న తర్వాత, ఆ దేవాలయంతో తనకున్న బలమైన, లోతైన అనుబంధం గురించి ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. నేను మొదటిసారిగా కెమెరా ముందు నిలబడింది ఈ పవిత్ర భూమిలోనే. నా మొదటి సినిమా జ్ఞాపకాలు, అపారమైన భక్తి ఈ ప్రదేశంతో ముడిపడి ఉన్నాయి. అందుకే ప్రతిసారీ ఇక్కడికి రావడం నాకు చాలా ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది అని సారా తెలిపారు. సారా అలీ ఖాన్ తరచుగా కేదార్‌నాథ్‌ను సందర్శిస్తూ, ఆ అనుభూతులను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. హిందూ దేవాలయా లను సందర్శించడం, సంప్రదాయాలను గౌరవించడం పట్ల ఆమె చూపించే ఆసక్తిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది స్కై ఫోర్స్, మెట్రో ఇన్ డీనో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సారా ప్రస్తుతం పతి పత్ని ఔర్ దో వో అనే చిత్రంలో నటిస్తుంది.

# సింగరేణి ఆసుపత్రుల్లో రోగులకు
# సరైన వైద్య సౌకర్యాలు కల్పించాలి

- ఉత్పత్తి దాహంతో కార్మికుల ఆరోగ్యాన్ని దెబ్బతీయొద్దు
- కార్మికులు వారి కుటుంబాలు ఆరోగ్యం గా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం.
- మణుగూరు, గోదావరిఖని ఆసుపత్రుల్లో జరిగిన సంఘటనలకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి.
- ఏడు నెలలుగా నిలిచి పోయిన మెడికల్ బోర్డు ను వెంటనే నిర్వహించాలి.
- చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను కోరిన గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి : కొరిమి రాజ్ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 23/అక్షరం న్యూస్‌బీ సింగరేణి లో కార్మికులు వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుందని, నిర్లక్ష్యం గా వ్యవహరిస్తె సంస్థ మనుగడకు ప్రమాదమని, కార్మికులకు, వారి కుటుంబాలకు, రిటైర్డ్ ఉద్యోగులకు సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ ను కోరారు. గురువారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రిని సందర్శించి అనంతరం సి.ఎం.ఓ తో సింగరేణి లో ఉన్న ఆసుపత్రుల్లో జరుగుతున్న పరిణామాలపై మాట్లాడారు. సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందక కార్మికులు, వారి కుటుంబాలు, రిటైర్డ్ ఉద్యోగులు అనేక అవస్థలు పడుతున్నారని, వెంటనే యాజమాన్యం అన్ని రకాల మెడిసిన్స్ తో పాటు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల గోదావరిఖని, మణుగూరు లో జరిగిన సంఘటనలకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి ప్రధాన ఆసుపత్రితో పాటు అన్ని ఏరియా ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్ లను, గైనకాలజిస్ట్ లను, పిల్లల డాక్టర్ లను, రేడియలజిస్టులను, టెక్నీషియన్స్ లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా రోగ నిర్ధారణ చేసే పరికరాలైన బి.పి మిషన్లు, ఈ.సి.జి, టూడి ఏకో, స్కానింగ్, సి.టి మరియు ఎం.ఆర్.ఐ మిషను లను అందుబాటులో ఉంచాలని, కొన్ని ఏరియా హాస్పిటల్ లో విలువైన వైద్య పరికరాలు ఉన్నా వాటిని నిర్వహించేందుకు సరైన టెక్నిషియన్స్, రేడియాలజిస్టులు లేక లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన విలువైన వైద్య పరికరాలు మూలన పడి ఉన్నాయని, ముఖ్యంగా గోదావరిఖనిలో ఈ పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. కార్మికుల ఆరోగ్యం విషయంలో యాజమాన్యం రాజీ పడకుండా అవసరమైతే కార్పొరేట్ హాస్పిటల్స్ కు పంపించి మైరుగైన వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గత కొన్ని నెలలుగా మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని, చాలా మంది కార్మికులు తీవ్ర అనారోగ్యానికి గురవడం వల్ల వారు విధులు నిర్వహించక అనేక అవస్థలు పడుతున్నారని వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో డాక్టర్ లు దురుసుగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. ఉత్పత్తి దాహంతో కార్మికుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయొద్దని, వారు ఆరోగ్యంగా ఉంటేనే బొగ్గు ఉత్పత్తి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ తో పాటు తదితరులు ఉన్నారు.

# ప్రజలు సైబర్ నేరాల బారిన
# పడకుండా నిత్యం అప్రమత్తం చేయాలి





- పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికై బాధ్యతగా కృషి చేయాలి
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి
- బోడు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 23/ అక్షరం న్యూస్‌బీ ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం అప్రమత్తం చేస్తూ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బోడు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. బోడు పోలిస్టేషన్ సందర్శనకు విచ్చేసిన ఎస్పీని ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. బోడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్





పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, టేకులపల్లి సీఐ సత్యనారాయణ,ఎస్సై శ్రీనివాసరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు

### ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు డిఎస్పీ : రెహమాన్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ అక్టోబర్ 23/ అక్షరం న్యూస్‌బీ ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవనీ కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అదేశాల మేరకు చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి కేసులతో సంభంధం ఉన్న వ్యక్తులకు గురువారం డిఎస్పీ కార్యాలయంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ గంజాయి కేసులలో సస్పెక్ట్ షీట్స్ తెరవబడి ఉన్న వ్యక్తులపై నిరంతర నిఘా పెట్టడం జరిగిందని అన్నారు. గతంలో గంజాయి అక్రమ రవాణా,విక్రయం,సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రవర్తన మార్చుకోని వ్యక్తులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని, కష్టపడి సంపాదించి కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా గడపాలని సూచించారు. డ్రగ్స్ ను సమూలంగా నిర్మూలించడంలో పోలీస్ వారికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులు వారికి సమాచారం అందించి భాద్యతగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్, కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునికి పూర్వ విద్యార్థుల సన్మానం



పెద్దపెల్లి జిల్లా, అక్టోబర్ 23 అక్షరం న్యూస్ :ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయని ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 కు గాను కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వేదవ్యాస హైస్కూల్ కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు డాక్టర్ కుమార్ పిల్లలు. మాణితేజ. సంజన లు గురువు ని శాలువాతో సత్కారించి స్వీట్ అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే ఉమామహేశ్వర్ మరెన్నో ఉన్నత అవార్డు లు అందుకోవాలని విద్యార్థులు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ కుమార్.పాఠశాల ప్రిన్సిపాల్ దివాకర్. కరెస్పాండెంట్ సదయ్య. శ్రీకాంత్. సౌమ్య.ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## ఎన్టిపిసి ఎఫ్సిఐకి క్రాస్ రోడ్ లో ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టి పిసి అక్టోబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి లో సినీ హీరో డార్లింగ్ ప్రభాస్ జన్మదిన వేడుకలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ప్రభాస్ అభిమానులు సునీత రెడ్డి సుమలతల ఆధ్వర్యంలో ఎన్టిపిసి ఎఫ్సిఐ క్రాస్ రోడ్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మధ్యాహ్నం గౌతమి నగర్ సాయిబాబా గుడిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం రాత్రి జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు కందుల సంధ్యారాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభాస్ తెలుగులోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గొప్ప నటుడు అని అన్నారు. ఆయన నటించిన బాహుబలి చిత్రం నుంచి వరుసగా అన్ని సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో హిట్ సాధించాయని కొనియాడారు. సలార్ టు, కల్కి టు చిత్రాల కోసం ఎదురుచూస్తున్నామని అన్నారు. ఈ డిసెంబర్ ల విడుదల కాబోయే రాజా సాబ్ చిత్రం మంచి విజయం సాధించాలని అన్నారు. సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో నిర్మించబోయే స్పిరిట్ సినిమా కోసం మొత్తం ప్రపంచమే ఎదురు చూస్తుందని ఆమె చెప్పారు. ప్రభాస్ అభిమానులు కేవలం స్వీట్లు కేకులు కాకుండా అన్నదానాలు లాంటి కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు.



# ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ లా మారిన కొత్తగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి

- నీరు నిలిచిపోవడం వల్ల స్కిడ్ అవుతున్న వాహనాలు
- గతంలో ఇదే తరహా ప్రమాదంలో యాష్ ట్యాంకర్ కింద పడి ఇద్దరు మృతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 23/ అక్షరం న్యూస్బీ రోడ్డు ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా కొత్తగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి మారింది. అండర్ బ్రిడ్జి కి వెళ్ళే రోడ్డు మూల మలుపు ప్రమాద కరంగా ఉండడం, వర్షాల వల్ల నీరు నిలిచిపోవడంతో భారీ వాహనాలు మలుపు తిరిగే సమయంలో బోల్తా కొడుతున్నాయి. గతంలోనే ఇదే తరహాలో అదే ప్రదేశంలో యాష్ ట్యాంకర్ ద్విచక్ర వాహనం పై వెళ్తున్న ఇద్దరి పై బోల్తా పడడంతో ఇద్దరు అక్కడి కక్కడే మృతి చెంది నెలలు గడవక ముందే మరల అనగా గురువారం ఉదయం సుమారు 5గం ల ప్రాంతంలో పాల్వంచ నుంచి యాష్ లోడ్ తో వస్తున్న టిఎస్ 29టి 2222 నెంబర్ గల భారీ లారీ పక్కనే టాటా ఎస్ కూలీలతో మరియు వెనుక మిక్సర్ పై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కూలీలకు, డ్రైవర్లకు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు కానీ లారీ మరియు ఆటో , మిక్సర్ పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్న ఇక్కడ అధికారులు ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి చర్యలను తీసుకోవడంలో విఫలమవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా రైల్వే అండర్ బ్రిడ్జి మలుపు వద్ద పోలీసులు యాక్సిడెంట్ జోన్ గా గుర్తించి, అక్కడ రోడ్డు మరమ్మతులు చేయించి, మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేసి, ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రతి గ్రామానికి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టి రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తాం

- రేగళ్ల, బావోజీతండా, లోతువాగు పంచాయితీల రూ.44.50లక్షల రోడ్లకు ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన
- లక్ష్మీదేవిపల్లి మండలంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు పూర్తిచేస్తాం
- నిర్మాణ పనుల్లో ఎలాంటి అవినీతి జరిగినా సహించేదిలేదు కొత్తగూడెం శాసనసభ సభ్యులు: కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /లక్ష్మీదేవిపల్లి/ అక్టోబర్ 23/ అక్షరం న్యూస్ : లక్ష్మీదేవిపల్లి మండలంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణంతోపాటు ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని రేగళ్ల, బావోజీతండా, లోతువాగు పంచాయితీల పరిధిలో ఈజిఎస్ పథకంలో మంజూరైన రూ. 44. 50లక్షలతో నిర్మించనున్న 8 సిసి రోడ్లకు గురువారం అయన శంకుస్థాపన చేశారు. మండలంలో గంగమ్మగుడి గిరిజన గ్రామానికి మంజూరైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... మండలంలోని ప్రతి గ్రామానికి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం చేపట్టి రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలిపారు. ఈజిఎస్ పథకంలో మండలానికి మరో 60 రోడ్లు, డ్రైన్లు మంజూరయ్యాయని, త్వరలో వాటికి శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. శంకుస్థాపనలు జరిగిన అభువృద్ధి పనులు నాణ్యతతో పదికాలాలపాటు నిలిచివుండేలా నిర్మాణాలు చేపట్టాలని, ఎలాంటి అవినీతి జరిగినా సహించేదిలేదని, అధికారులు పనులను నిత్యం పర్యవేక్షించాలని, ప్రజలు సైతం నిర్మాణాల్లో అనుమానం వస్తే ఫిర్యాదు చేయాలనీ సూచించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నాయకులు దారా శ్రీనివాస్, దేవరగట్ల రాంబాబు, కంటెం సత్యనారాయణ, పరుపర్తి రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ...



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 23/ అక్షరం న్యూస్ : భద్రాచలం నుంచి చర్ల వెళ్లే దారిలో ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన ఎటపాక, కన్నాయిగూడెం రోడ్డు బాగోలేదని దీక్ష చేస్తుండగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెం పర్యటన ముగించుకుని వస్తుండగా కన్నయిగూడెం గ్రామస్తులు దీక్ష చేస్తుండగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ఆంధ్ర సరిహద్దు ప్రాంతం అవడంతో మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. మా రోడ్లో పాడైపోయి చాలా ఇబ్బంది పడుతున్న ఎవరూ పట్టించుకోవటం లేదని తెలియజేయగా ప్రత్యేక చొరవ తీసుకొని మరమ్మత్తు పనులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రత్యేక దృష్టి సాధించి మరమత్తు పనులు చేసే విధంగా అధికారులను ఆదేశించారు. వెంటనే స్పందించిన అధికారులు పనులను ప్రారంభించారు. అట్టి పనులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దగ్గర ఉండి పనులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో జనజీవనం స్తంభించిపోతున్న స్పందించరా..

- మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి.
- జాతీయ రహదారిని పునర్మించకుంటే ప్రజా తిరుగుబాటు తప్పదు.
- సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.
- వెంకటాపురం నుండి భద్రాచలానికి అత్యవసర సర్వీసులు కూడా నడిచే పరిస్థితి లేదు.
- సిపిఐఎం ములుగు జిల్లా నాయకులు సూడి కృష్ణారెడ్డి.
- ఇసుక లారీలను నివారించి జాతీయ రహదారిని పునర్మించాలని రోడ్డు భవనాల శాఖ మంత్రికి సీపీఐఎం వినతి
- పరిస్థితి ఇంత దారుణంగా ఉందన్న విషయం మా దృష్టికి రాలేదు.
- వీలైనంత త్వరగా జాతీయ రహదారిని పునర్ నిర్మిస్తాం.
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ.



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 23/ అక్షరం న్యూస్ : గత సంవత్సర కాలంగా ఇసుక రవాణాతో భద్రాచలం వెంకటాపురం మధ్య జాతీయ రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోయి ఏజెన్సీ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయి జనజీవనం స్తంభించిపోతున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా ఉండటం లేదని ఎక్కడికక్కడే ప్రజల స్వచ్ఛందంగా పోరాటంలోకి వచ్చిన ప్రభుత్వ పెద్దలు స్పందించకపోవడం దారుణమని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం భద్రాచలం వెంకటాపురం జాతీయ రహదారిని పునర్మించాలని రహదారులను ధ్వంసం చేస్తున్న ఇసుక లారీలను నియంత్రించాలని కోరుతూ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సిపిఐ ఎం పార్టీ తరఫున జూలకంటి రంగారెడ్డి, మచ్చ వెంకటేశ్వర్లు సూడి కృష్ణారెడ్డి ల బృందం వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ దక్షిణ అయోధ్యగా విరజిల్లుతున్న భద్రాచలం నుండి యాత్రికులు పర్ణశాలకు కూడా వెళ్లే పరిస్థితి లేకుండా రోడ్లు తయారయ్యాయని అన్నారు. వెంటనే ఇసుక లారీలు నియంత్రించి రోడ్డులను పునర్మించాలని కోరారు.

### ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా తిరుగుబాటు తప్పదు.. సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

ఇసుకసురుల అత్యాశకు ఏజెన్సీ రోడ్డు లన్ని పూర్తిగా ధ్వంసం అయిపోయాయని గత ఆరు నెలలుగా సిపిఐ ఎం తో పాటు ఇతర రాజకీయ పక్షాలు స్వచ్ఛంద సంస్థలు ఎన్ని పోరాటాలు చేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు కళ్ళు తెరిచి రోడ్డు నిర్మాణం పట్టకపోతే ప్రజా తిరుగుబాటు తప్పదని స్పష్టం చేశారు. గత ఆరు నెలల నుండి పరిస్థితి మరింత దారుణంగా తయారైందని విలీన గ్రామాలైన కన్నాయిగూడెం ఎట్టపాక వద్ద పూర్తిగా రోడ్డు ద్వంసం అయిపోయిందని తూరుబాక తో పాటు చర్ల మండలంలో కూడా అనేకచోట్ల రాకపోకలు కొనసాగించే అవకాశంకూడా లేకుండా పరిస్థితి చేజారిపోయిందని అన్నారు. గత వారం కన్నాయిగూడెం ఎటపాక గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి లారీలను అడ్డుకోవడమే కాకుండా 24 గంటల పాటు రోడ్డుపైనే బయటించారని గుర్తు చేశారు. దుమ్ముగూడెం మండలంలో సైతం అనేకసార్లు రైతులు ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లమీదకు వచ్చి రాస్తారోకో నిర్వహించారని ఇంత జరుగుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు ఏమి పట్టనంటే అహరిస్తున్నారని ఇదే కొనసాగితే ఏజెన్సీ వ్యాప్తంగా తిరుగుబాటు తప్పదని మచ్చ హెచ్చరించారు. రోడ్ల నిర్మాణం కోసం సిపిఐఎం పాదయాత్ర తల పెడితే వేలాదిమంది ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారంటే పరిస్థితి ఎంత దారుణంగా మారిందో అర్థం చేసుకోవాలని కోరారు. రహదారుల విధ్వాంశంపై ఇటీవల వివిధ పత్రికలలో వచ్చిన కథనాలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సిపిఐ ఎం బృందం చూపించి విషయ తీవ్రతను వివరించారు.

### అత్యవసర సర్వీసులు సైతం నడిచే పరిస్థితి లేదు...... సూడి కృష్ణారెడ్డి...

వెంకటాపురం చర్ల దుమ్ముగూడెం మండలాల నుండి భద్రాచలం వైద్యం కోసం తరలి వెళ్లేందుకు అంబులెన్సులు కూడా నడిచే పరిస్థితి లేకుండా రోడ్డులు ధ్వంసం అయిపోయాయని ప్రజాప్రతినిధుల అత్యాశే దీనికి ప్రధాన కారణమని ములుగు జిల్లా సిపిఐఎం సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. భద్రాచలం నుండి చెర్ల వెంకటాపురానికి ఆర్టీసీ బస్సులను సైతం భారీగా తగ్గించేసారని టాటా మ్యాజిక్ ఇతర ప్రైవేట్ వాహనాలు సైతం ఈ దారి మీద తిరిగే సాహసం చేయటం లేదని అన్నారు. వెంటనే ప్రభుత్వ స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### పరిస్థితి ఇంత దారుణంగా తయారైన విషయం మా దృష్టికి రాలేదు.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

భద్రాచలం నుండి వెంకటాపురం మండలాల మధ్య గల జాతీయ రహదారి ఈ స్థాయిలో ధ్వంసం అయిపోయిందన్న విషయం గానీ ప్రజల నుండి ఈ స్థాయిలో తిరుగుబాటు వస్తుందన్న విషయం గానీ మా దృష్టికి రాలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. జనజీవనం స్తంభించిపోయే స్థాయిలో రోడ్డులో అయిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ కూర్చొని ఉండదని వీలైనంత త్వరగా బడ్జెట్లో పెట్టి జాతీయ రహదారిని పునర్ నిర్మిస్తామని సిపిఐఎం బృందానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. అంతేకాకుండా రోడ్లను ఈ స్థాయిలో ధ్వంసం చేస్తున్న ఇసుక లారీల నియంత్రణ కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటికైనా ఈ విషయాన్ని సిపిఐఎం బృందం ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావటం అభినందనీయమని అన్నారు.

వినతి పత్రంపై సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సిపిఐఎం బృందం అభినందనలు తెలియజేస్తూ వీలైనంత త్వరగా రోడ్ల పునర్మాణానికి చర్యలు చేపట్టాలని మరోసారి విన్నపించారు.

# భద్రాచలంలో ఘనంగా వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

- పోరాటయోధుడు ఒడ్డే ఓబన్న
- భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు
- పాల్గొన్న రాష్ట్ర ఎంపీసీ చైర్మన్, జరిపేటి జైపాల్
- వడ్డె రాజుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి అంతయ్య



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం / అక్టోబర్ 23 /అక్షరం న్యూస్ : భారతదేశంలో బ్రిటిష్ వలస పాలకుల ఆగడాలను, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటం జరిపిన యోధుడు వడ్డే ఓబన్న అని శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు అన్నారు. వడ్డే రాజుల సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు అధ్యక్షతన గురువారం వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటరావుతో పాటు రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్, వడ్డె రాజుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి అంతయ్య పాల్గొని మాట్లాడుతూ.... భద్రాద్రిలో వడ్డే రాజుల విగ్రహం ఏర్పాటు హర్ష నియమన్నారు. శిస్తులు వసూలు విషయంలో బ్రిటీష్ ఈస్టు ఇండియా కంపెనీ అధికారులకు మరియు రేనాటి పాలెగాళ్లకు మధ్య ప్రారంభమైన ఘర్షణలు క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయన్నారు. నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటం ఇందులో ముఖ్యమైందన్నారు. ఈ పోరాటంలో సైన్యాధ్యక్షుడిగావున్న వడ్డే ఓబన్న వీరోచిత పాత్రను పోషించారని, వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని 10 వేలమందితో ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడిన మహోన్నత వ్యక్తి వడ్డే ఓబన్న అని అన్నారు. బ్రిటీష్ పాలకుల దౌర్జన్యానికి వ్యతిరేఖంగా వడ్డే ఓబన్న చేసిన పోరాట పటిమను భవిష్యత్ తరాలకు ఆదర్శమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డె రాజుల సంఘం జిల్లా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బండారు నాగేశ్వరరావు, బండారు వెంకట రమణయ్య, బత్తుల నరసింహులు, బత్తుల తిరుపతయ్య, బత్తుల రామారావు, గుంజ చెన్నకేశవ, యువజన అధ్యక్షులు బండారు కృష్ణ, తమ్మిశెట్టి రాము, దండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అరుదైన ఘటన...

- 5 కేజీల బాల భీముడికి, భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో జన్మనిచ్చిన తల్లి రాణి...
- తల్లి బిడ్డ, క్షేమంగా ఉన్నారని తెలిపిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్, మరియు వైద్యులు...



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 23 /అక్షరం న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రిలో ఈరోజు మధ్యాహ్నం అడుగైన ఘటన చోటు చేసుకుంది, మణుగూరు పట్టణానికి చెందిన, జోగునూరు బాబు, అతని భార్య అయిన జోగునూరు రాణి కి పురిటి నొప్పులు రావడంతో, మణుగూరు ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి గర్భిణీ స్త్రీ అయిన రాణి కి, షుగర్ లెవెల్స్ బాగా ఎక్కువగా ఉండడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్లు పరీక్షలు నిర్వహించి తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని, వెనువెంటనే ఆపరేషన్ నిర్వహించి పండంటి మగ బిడ్డకు కాన్పు చేశారు, పుట్టిన మగ బిడ్డ బరువు చూడగా ఒక్కసారిగా హాస్పటల్ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు ఆశ్చర్యానికి గురయ్యారు పుట్టిన మగ బిడ్డ ఐదు కేజీలు ఉండి బాల భీముడులా ఉండటం కాన్పు చేసిన డాక్టర్, మరియు సిబ్బంది, మరియు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు, అనంతరం తల్లి బిడ్డను పరీక్షించిన వైద్యులు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని, ఇలాంటి ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరగటం ఎంతో ఆనందంగా ఉందని, పేద ప్రజలందరూ ప్రభుత్వ సేవలు వినియోగించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేపించుకోవాలని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిం డెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ అన్నారు.



# సినీ హీరో ప్రభాస్ పుట్టినరోజు అభిమానుల రక్తదానం

**సేవా గుణం చాటుకున్న యువత**



భద్రాద్రి కొత్తగూడెం/ ?భద్రాచలం/ అక్టోబర్ 23/ అక్షరం న్యూస్ : ?సినీ హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని భద్రాచలంలోని యువ అభిమానులు తమ అభిమానాన్ని కేవలం థియేటర్లకే పరిమితం చేయకుండా, సామాజిక సేవ వైపు మళ్లించి ఆదర్శంగా నిలిచారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పది మంది అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.?ఈ సేవా కార్యక్రమానికి పట్టణ ట్రాఫిక్ ఎస్.ఐ. తిరుపతిరావు, పట్టణ ఎస్.ఐ. సతీష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "హీరోల అభిమానులు కేవలం వినోదానికే కాకుండా, ఇలా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా యువతకు స్ఫూర్తిగా నిలిచరని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని" వారు అభినందించారు.?రక్తదానం చేసిన అభిమానులు మాట్లాడుతూ, గతంలోనూ అనేకసార్లు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిని కాపాడామని, ఇలా రక్తదానం చేయడం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. తమలాగే ప్రతి ఒక్క హీరో అభిమాని రక్తదానాలు చేసి 'ప్రాణదాతలు' కావాలని కోరారు.మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ, ప్రభాస్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన అభిమానులను అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రతి హీరో అభిమానులు తమ అభిమాన నటుల జన్మదినం సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. ?ఈ రక్తదాన శిబిరంలో కరుకు శివకుమార్, ఉడతా సందీప్ రెడ్డి, ప్రభు కుమార్, లోకి, హృదయ్, వినయ్, వెంకీ సహా పలువురు ప్రభాస్ అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వైద్య కళాశాల అభివృద్ధి అంటే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి

- వైద్య విద్యార్థుల భవిష్యత్తు దేశ ఆరోగ్య రక్షణకు పునాది
- వైద్య విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన సదుపాయాలు కల్పించాలి జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 23 /అక్షరం న్యూస్ బీ వైద్య విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి, కళాశాల అన్ని విభాగాలు, వసతులు, నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ కొత్తగా నిర్మాణంలో ఉన్న హాస్టల్ వసతి భవనాన్ని పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

వైద్య కళాశాల అభివృద్ధి అంటే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి అని, వారికి సౌకర్యవంతమైన వసతి, పరిశుభ్రమైన ఆవరణ, ఉత్తమ విద్యా వాతావరణం, ఆధునిక పరికరాలు అందుబాటులో ఉండాలి అన్నారు. వైద్య విద్యార్థుల భవిష్యత్తు దేశ ఆరోగ్య రక్షణకు పునాది అవుతుంది కాబట్టి కళాశాల అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకోవాలి అని ఆయన అన్నారు. కళాశాల ఆవరణలో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలను నాటాలని, విద్యార్థులలో పర్యావరణ స్ఫూర్తి పెంపొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు సులభంగా కళాశాలకు చేరుకునేలా బస్సు ఏర్పాటుకు ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసి బస్సు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్య విద్యార్థులకు మెరుగైన బోధన వాతావరణం కల్పించేందుకు ల్యాబ్‌లు, లెక్చరర్ గ్యాలరీ, క్లాస్‌రూములు, లైబ్రరీ వంటి కళాశాల విద్యార్థులకు మెరుగైన బోధన, శిక్షణ అందించేందుకు అవసరమైన మౌలిక వసతులపై పూర్తి నివేదికను సమర్పించాలనీ, దానిపై ప్రాధాన్య క్రమంలో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది లెక్చరర్ గ్యాలరీ ఏర్పాటుకు విజ్ఞప్తి చేయగా, దానిని త్వరలోనే అమలు చేసేలా చర్యలు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు.పర్యటనలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, డాక్టర్ సురేష్ బాబు వార్డెన్, కోటేశ్వరరావు ఏడిఈ, అధ్యాపకులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత వ్యవసాయ పద్ధతులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తాయి

- జిల్లాలోని అన్ని మండలాల్లో ఇలాంటి మోడల్ ఫామ్ షెడ్‌లను ఏర్పాటు
- మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్: జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ అక్టోబర్ 23/ అక్షరం న్యూస్‌బీసమీకృత వ్యవసాయ పద్ధతులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పేర్కొన్నారు. గురువారం బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజార గ్రామంలో సమీకృత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతుల ఆర్థికాభివృద్ధి దిశగా వ్యవసాయ ఆధారిత అనుబంధ రంగాలను సమీకరించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రైతులు కూరగాయల సాగుతో పాటు బంతిపువ్వులు, కొర్రమీను చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం మరియు మేకల పెంపకం వంటి పలు రంగాలను ఒకే ఆవరణలో నిర్వహించడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణం సమీకృత వ్యవసాయం యొక్క ప్రాతినిధ్య మోడల్‌గా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్‌ను ప్రతి మండలంలో అమలు చేయాలన్న లక్ష్యంతో మొరంపల్లి బంజార గ్రామంలో ప్రారంభించినట్లు కలెక్టర్ వివరించారు. నిర్ణీత ప్రణాళిక ప్రకారం ప్రతి షెడ్‌లో చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం వంటి రంగాలను సమన్వయంగా అభివృద్ధి చేయడంతో పాటు షెడ్డు పరిసరాల్లో కూరగాయలు, పూలు సాగు చేసి రైతులు మరింత లాభదాయకమైన ఆదాయాన్ని పొందగలరని సూచించారు..

పలుగు చేతపట్టి షెడ్ నిర్మాణానికి గుంతను తవ్విన జిల్లా కలెక్టర్

కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్వయంగా పలుగు చేతపట్టి షెడ్ నిర్మాణానికి గుంతను తవ్వి పనులను ప్రారంభించారు. అనంతరం మోడల్ ఫామ్‌లో ఇప్పటికే సాగులో ఉన్న కూరగాయలు, బంతిపువ్వుల పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సమీకృత వ్యవసాయ పద్ధతులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తాయని, ముఖ్యంగా యువ రైతులు ఈ పద్ధతులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో ఇలాంటి మోడల్ ఫామ్ షెడ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా రైతులు వీటి గురించి అవగాహన పొంది, తమ గ్రామాల్లో కూడా ఈ విధానాలను అమలు చేయడం ద్వారా ఆదాయ వనరులను విస్తరించగలరని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం అవసరమైన అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డీ.ఏ ఈసీ రాజు, ఏపీఓ వెంకయ్య, ఉపాధి హామీ పథకం ఏపీఓ, ఐకెపి ఏపీఎం, పంచాయతీ సెక్రటరీ, టెక్నికల్ అసిస్టెంట్, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ అక్టోబర్ 23/అక్షరం న్యూస్‌బీకొత్తగూడెం నియోజకవర్గం, లక్ష్మీదేవిపల్లి మండలం,చాతకొండలోని ఎస్-ఎస్ ఫంక్షన్ హాల్ నందు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు మనమరాలు ఓణీల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, డాక్టర్ రమేష్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని. నాగేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ భుక్యా.రాంబాబు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా,ఓబీసి జిల్లా సెక్రటరీ బొబ్బాల.వెంకట్ యాదవ్,గోబ్రియా నాయక్ చిన్నారిని ఆశీర్వదించారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు. పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్



ఓదెల./పెద్దపల్లి అక్టోబర్23(అక్షరం న్యూస్)

పోత్కపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించిన ఎస్సై దీకొండ రమేష్‌విద్యార్థులకు "మాదకద్రవ్యాల ముప్పు - మాదకద్రవ్యాల నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండవచ్చు." అనే అంశంపై, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరవలేనివని, వారి సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే విజయ రమణారావు**



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 23(అక్షరం న్యూస్) రైతులందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతుల సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు ఈ సందర్భంగాగురువారం ఓదెల మండలంలోని పోత్కపల్లివ్యవసాయ మార్కెట్ యార్డులో డీసీఎంఎస్ ద్వారా మొక్క జొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మరియు సింగిల్ విండో ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణు తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ రైతులు అధైర్య పడద్దని పోయిన యాసంగి పంట ప్రస్తుత వరి పంట సన్నవడ్లకు బోనస్ ఇవ్వబోతున్నామని అన్నారు రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. 14 శాతం తేమతో 2400 రూపాయలు మొక్కజొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. అదేవిధంగా రైతులు ఎలాంటి అధైర్య పడద్దని పోయిన యాసంగి మరియు ఈ వర్షాకాలం పండించే సన్న వడ్లకు ఒకేసారి 500 బోనస్ చెల్లించబోతున్నామని అన్నారు రైతులంతా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిఎంఓ ప్రవీణ్ రెడ్డి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి పోత్కపల్లి డీసీఎంఎస్ ఇన్చార్జి కొట్టే రాజేందర్ మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ బాయమ్మపల్లి మాజీ సర్పంచ్ పడాల రాజు రెడ్డి రజనీకాంత్ మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య మాజీ సర్పంచ్ అంకం రమేష్ ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య తోపాటు మాజీ సర్పంచ్ పిట్టల రవి కుమార్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు

# మల్లికార్జున స్వామి దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ వేణు

ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 23(అక్షరం న్యూస్)

ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని గురువారం పెద్దపల్లి అదనపు కలెక్టర్ డాక్టర్ వేణు దర్శించుకున్నారు ఆలయానికి వచ్చిన అడిషనల్ కలెక్టర్కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించిన ఆలయ అధికారులు అనంతరం ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చనలు అభిషేకాలు చేసి తీర్థప్రసాదాలు అందించారు అనంతరం అదనం కలెక్టర్కు శాలువతో సన్మానం చేసి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించిన ఆలయ అధికారులు అడిషనల్ కలెక్టర్ వెంట ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609